జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 15 సంచిక 215 విశాఖపట్నం బుధవారం 05 ఏప్రిల్ 2023 8 పేజీలు వెల : 5.00

# మారుతున్న రాజకీయ ముఖచిత్రం..

## కొత్త పొత్తులు.. ఎత్తులతో... పొలిటికల్ పిక్చర్ అదుర్స్



అమరావతి: ఏపీలో రాజకీయ సమీకరణలు మారబోతున్నాయా? తాజా పరిణామాలు అదే సంకేతాన్ని కాసింత స్పష్టంగానే ఇస్తున్నాయి. ఇప్పటి వరకు వున్న రాజకీయ సమీకరణలు మరికొన్ని రోజుల్లో మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఏపీలో అసెంబ్లీ ఎన్నికలకు ఏడాది సమయం మిగిలుంది. ఈలోగా పొలిటికల్ యాక్టివిటీ బాగా పెరగడం ఖాయం. అధికారంలో వున్న వైఎస్సార్సీపీ వచ్చే ఎన్నికలకు సన్నాహకంగా ఏప్రిల్ 3వ తేదీన కీలకమైన ఎమ్మెల్యేల భేటీ నిర్వహించింది. నలుగురైదుగురు ఎమ్మెల్యేలు మినహా అందరు ఎమ్మెల్యేలు దీనికి హాజరు కాగా.. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. అందరినీ కాపాడుకుంటానంటూనే సుతిమెత్తగా వార్నింగులిచ్చారు. ప్రజలతో మమేకం కావడమే రాజకీయమంటూ తనదైన శైలిలో ప్రజలకు మరింత దగ్గరవ్వాలని సూచించారు. ఏడాదికాలం మొత్తం ప్రజలకు సన్నిహితంగా వుంటూ ఎన్నికల్లో మళ్ళీ గెలిచేందుకు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకోవాలన్నారు. ఈరకంగా చూస్తే 2024 అసెంబ్లీ ఎన్నికలకు జగన్ వ్యూహం అమలు మొదలైందనే అనుకోవాలి. అదేసమయంలో వచ్చే ఎన్నికల్లో విపక్షాలకు ఎలాంటి కీలకాస్త్రాలను మిగిల్చవద్దని భావిస్తున్న జగన్.. కేంద్రం నుంచి సాధించాల్సిన వాటిపై ఫోకస్ చేశారు. వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు ఢిల్లీ వెళ్ళి రాష్ట్రానికి కావాల్సిన వాటిపై కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతోపాటు కేంద్రంలో కీలక మంత్రి అమిత్ షాతో జగన్ భేటీ అయి వచ్చారు. పెండింగు ప్రాజెక్టులను పట్టాలెక్కించడం ద్వారా ఎన్నికలకు సమాయత్తం కావాలన్నది జగన్ వ్యూహంగా కనిపిస్తోంది. ఒకవైపు పార్టీ వర్గాలను మరీ ముఖ్యంగా ఎమ్మెల్యేలను ఎన్నికలకు సిద్ధం చేస్తూనే ఇంకోవైపు విపక్షాలపై సునిశిత విమర్శలు చేస్తున్నారు వైఎస్ జగన్. 2014-19 మధ్య కాలం నాటి వైఫల్యాలను సందర్భం వచ్చిన ప్రతీసారి ఎండగడుతున్నారు. అమరావతి భూముల పంపిణీకి రంగం సిద్ధం చేస్తున్నారు. సుప్రీంకోర్టులో కేసు విచారణ వాయిదా పడింది కాబట్టి ఆగుతున్నారు కానీ లేకపోతే ఈపాటికి వైజాగ్‌కి రాజధానిని తరలించే కార్యక్రమాన్ని కూడా జగన్ వేగవంతం చేసేవారే. ఆ మేరకు సీఎం ఫిబ్రవరి నెలాఖరులోనే ఫీలర్లు వదిలారు. రాజధాని కేసు విచారణ జూన్‌కి వాయిదా పడేసరికి ప్రస్తుతానికి రాజధాని అంశం ఓ మూడు,నాలుగు నెలల పాటు వాయిదా పడిందనిపిస్తోంది. ఇటీవల జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాస్త ఖంగుతిన్నా.. దానికి పైకి కనిపించకుండా జాగ్రత్త పడుతున్నారు జగన్. వైస్సార్సీపీ వర్గాలు కూడా అదేరకంగా గాంభీర్యాన్ని ప్రదర్శించే ప్రయత్నం చేస్తున్నారు. ఇక ఏపీలో కీలకమైన విపక్ష కూటమిలో పలు మార్పులు గోచరిస్తున్నాయి. ఏప్రిల్ 2న సాయంత్రం అకస్మాత్తుగా ఢిల్లీ చేరుకున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఏప్రిల్ 4 సాయంత్రానికి కూడా బీజేపీ అధినేతలను కల్వలేకపోవడం చర్చనీయాంశమైంది. బీజేపీ పెద్దలు ఉద్దేశపూర్వకంగానే జనసేన అధినేతకు అపాయింట్‌మెంటు ఇవ్వడం లేదన్న చర్చ జరుగుతోంది. నిజానికి బీజేపీ అధినాయకత్వం పిలిస్తేనే పవన్ కల్యాణ్ ఢిల్లీ వెళ్ళారని తొలుత ప్రచారం జరిగింది. కానీ రెండు రోజుల పాటు పవన్ కల్యాణ్‌తో బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా కానీ, హోం మంత్రి అమిత్ షా గానీ భేటీ కాకపోవడం, కనీసం అపాయింట్‌మెంటు కూడా ఖరారు కాకపోవడంతో ఏదో జరుగుతుందన్న ఊహాగానాలు మొదలయ్యాయి. (మిగతా 3లో..)

## దేశంలో గణనీయంగా పెరుగుతున్న కోవిడ్ కేసులు




న్యూఢిల్లీ : దేశంలో కోవిడ్ కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 3,038 మందికి కరోనా కొత్త కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ మంగళవారం వెల్లడించింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 21,179 యాక్టివ్ కేసులున్నాయని ఆరోగ్యశాఖ తెలిపింది. ఇక సోమవారం ఒక్కరోజే కరోనాతో తొమ్మిది మంది మృతి చెందారు. ఢిల్లీ, పంజాబ్, కేరళ రాష్ట్రాల్లో ఇద్దరు చొప్పున, జమ్మూ - కాశ్మీర్, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, వంటి రాష్ట్రాల్లో ఒక్కొక్కరు చొప్పున కరోనాకు బలయ్యారు. కరోనా ప్రారంభం నుంచి దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 4,47,29,284 మందికి కరోనా కేసులు నమోదయ్యాయి. కరోనా రికవరీ రేటు 98.76, మరణాల రేటు 1.19 శాతంగా శాతంగా ఉందని ఆరోగ్యమంత్రిత్వశాఖ వెల్లడించింది.

## తిరుపతిలో భూ ప్రకంపనలు.. ఇళ్ల నుంచి పరుగులు తీసిన జనం

తిరుపతికి అతి సమీపంలో భూమి కంపించింది. తిరుపతి దొరవారి సత్రంతో పాటు సమీప గ్రామాల్లో భూకంపం సంభవించింది. ఇండ్లలోని వస్తువులు ఒక్కసారిగా కిందపడిపోయాయి. దీంతో ప్రజలు భయంతో ఇళ్లలోంచి బయటకు పరుగులు తీశారు. భూకంప తీవ్రత స్వల్పంగా నమోదవ్వడం, ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం కూడా జరక్కపోవడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. భూకంప తీవ్రత రెక్టార్ స్కేల్ పై ఎంత నమోదైందని అనేది ఇంకా తెలియాల్సి ఉంది.

## ఏప్రిల్ 7 నుంచి 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం



అమరావతి: అన్ని వర్గాల అభివఅద్ధే లక్ష్యంగా సీఎం జగన్ పాలన కొనసాగుతోందని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ, ఏప్రిల్ 7 నుంచి 20 వరకూ రాష్ట్రవ్యాప్తంగా 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం చేపడుతున్నట్లు వెల్లడించారు."మా నమ్మకం నువ్వే జగన్ అనే మాట ప్రజల నుండి వచ్చిందని.. అందుకే ఆ పేరుతో కార్యక్రమం చేపట్టామని ఆయన పేర్కొన్నారు. 14 రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. "ప్రజల జీవితాల్లో మార్పులు తేవాలన్నదే మా ఆశయం. ప్రజలకు జవాబుదారీగా రాజకీయ పార్టీలు ఉండాలి. ప్రజలకు అనుగుణంగా పాలన ఉండాలి. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉన్న తేడా వివరిస్తాం. సంక్షేమ పథకాలు అమలవుతున్న తీరును తెలియజేస్తాం" అని సజ్జల అన్నారు."ఏడు లక్షల మంది సైనికులు 14 రోజులు సీఎం జగన్ తరపున ప్రతి కుటుంబానికి వెళ్లబోతున్నారు. 87 శాతం మంది ప్రజలు ప్రభుత్వం నుంచి నేరుగా ప్రయోజనం పొందారు. ఇలాంటి పరిస్థితి మన రాష్ట్రంలో తప్ప మరెక్కడా జరగలేదు. ప్రతిపక్షాల పేరుతో కొన్ని శక్తులు చేస్తున్న కుట్రలకు చెక్ పెట్టే కార్యక్రమం చేపట్టాం. ఏప్రిల్ నుంచి ఒక యజ్ఞంలాగా చేస్తున్నాం" అని సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

## అరుణాచల్‌ప్రదేశ్‌లోని 11 ప్రాంతాల పేర్లను మార్చిన చైనా..





డ్రాగన్ దేశం చైనా కవ్వింపులకు పాల్పడుతూనే ఉన్నది. భారత్ భూభాగాన్ని తన భూభాగమేనని చెప్పుకునేందుకు మరోసారి ప్రయత్నిస్తున్నది. అరుణాచల్‌ప్రదేశ్‌ను టిబెట్‌లోని దక్షిన భాగమని చెబుతున్న చైనా.. దాన్ని జాంగ్‌నామ్‌గా పేర్కొంటూ.. అక్కడి 11 ప్రాంతాల పేర్లను సిద్ధమైంది. చైనా కేబినెట్ జారీ చేసిన భౌగోళిక పేర్లపై నిబంధనల మేరకు.. చైనా పౌర వ్యవహారాల మంత్రిత్వశాఖ చైనీస్, టిబెటన్, పిన్యిన్ అక్షరాలతో ప్రామాణిక పేర్లను విడుదల చేసింది. ఈ పేర్ల మార్పు జాబితాలో రెండు భూభాగాలు, ఐదు పర్వత ప్రాంతాలు, రెండు నదులతోపాటు సబార్డినేట్ అడ్మినిస్ట్రేటివ్ జిల్లాలు ఉన్నాయి. ఈ విషయాన్ని చైనా అధికారిక పత్రిక 'గ్లోబల్ టైమ్స్' తెలిపింది. చైనా పేర్ల అరుణాచల్‌ప్రదేశ్‌లోని పలు ప్రదేశాలకు పేర్లు మార్చడం ఇదే తొలిసారేం కాదు. ఇంతకు ముందు 2017లో తొలి విడతలో ఆరు ప్రాంతాలకు కొత్తగా పేర్లను పెట్టింది. టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామా అరుణాచల్‌ప్రదేశ్‌ను సందర్శించిన కొద్ది రోజుల తర్వాత చైనా ప్రకటన చేసింది. ఆ సమయంలో దలైలామా పర్యటనపై సైతం అభ్యంతరం వ్యక్తం చేశారు. 2021లో రెండో విడతలో 15 ప్రాంతాలకు కొత్తగా పేర్లు పెట్టింది. తాజాగా మరో 11 పేర్లను మార్చబోతున్నట్లు పేర్కొంది. పేర్ల మార్పుపై భారత్ స్పందించింది. చైనా చర్యలను వ్యతిరేకించింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి ఒక ప్రకటన విడుదల చేశారు. చైనా ప్రకటనను చూశామని, ఈ చర్యలను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇంతకు ముందు సైతం పేర్లను మార్చేందుకు ప్రయత్నించిందని ఆయన గుర్తు చేశారు. అరుణాచల్ ప్రదేశ్ భారతదేశంలో అంతర్భాగంగా కొనసాగుతుందన్నారు. కల్పిత పేర్లను ఆపాదించే ప్రయత్నాలు వస్తవాలను మార్చలేవని స్పష్టం చేశారు.

## సుందర నగరంలో మంచు విధ్వంసం..

### ఆరుగురు మృతి.. హిమపాతంలో ఇరుక్కుపోయిన 350 మంది..!



సిక్కింలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన గ్యాంగ్‌టక్ లో విషాద ఘటన చోటుచేసుకుంది. మంగళవారం గ్యాంగ్‌టక్‌లో హిమపాతం భారీ విధ్వంసం సృష్టించింది. హిమపాతం కారణంగా ఆరుగురు చనిపోయారు. 11 మంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. ఘటనా స్థలంలో వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. ఘటనా స్థలం నుంచి దాదాపు 350 మందిని సురక్షితంగా తరలించారు. నలుగురు మృతుల్లో ఒక మహిళ, ఒక చిన్నారి కూడా ఉన్నట్లు సమాచారం. మంగళవారం మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో హిమపాతం సంభవించింది. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం, గ్యాంగ్‌టక్, నాథులా పాస్‌లను కలిపే జవహర్‌లాల్ నెహ్రూ మార్గంలో ఈ ప్రమాదం జరిగింది.



# వైఎస్ఆర్ ఆసరా వారోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెల్లంపల్లి



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 34వ డివిజన్ కేదారేశ్వర పేట విఎంసి కళ్యాణ మండపం లో మంగళవారం నాడు 34,35,56 డివిజన్ల లోని స్వయం సహాయక సంఘాల లోని అక్కా చెల్లెమ్మలకు వైఎస్ఆర్ ఆసరా పథకం క్రింద మూడవ విడత రుసుము విడుదల కార్యక్రమం జరుగింది ఈ కార్యక్రమానికి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని 352 స్వయం సహాయక సంఘాల లోని 3520 మంది అక్కా చెల్లెమ్మలకు 2 కోట్ల 37 లక్షల 65వేల నూట డెభై రెండు రూపాయల విలువైన చెక్కు ను అందచేశారు అనంతరం ముఖ్యమంత్రి చిత్ర పటానికి మహిళలతో కలిసి పాల అభిషేకం చేశారు అనంతరం వెలంపల్లి మాట్లాడుతూ పాదయాత్రలో అక్క చెల్లెమ్మలు కష్టాలు తెలుసుకొని ఆసరా విడుదల చేస్తున్న వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు.4 విడతల ద్వారా డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తున్నామన్నారు.గతంలో చంద్రబాబు మహిళలను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు.పవన్కళ్యాణ్,చంద్రబాబు,బీజేపీ వాళ్ళు మహిళలను మోసం చేశారన్నారు.మహిళల గుండెలలో జగన్ మోహన్ రెడ్డి వున్నారన్నారు.ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తున్నామన్నారు.మహిళలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది అని లక్ష్యంతో 50% రిజర్వేషన్ కల్పించిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు.మహిళలకు పెద్ద పీట వేసిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు.వచ్చే ఎన్నికలలో చంద్రబాబు,పవన్ కళ్యాణ్ ఇతర పార్టీలను నమ్మొద్దు అని పిలుపునిచ్చారు. .రాష్ట్ర ప్రజలు అంతా జగన్ కి జై జై లుపలుకుతున్నారన్నారు.వచ్చే ఎన్నికలలో చంద్రబాబు ఓడిపోతాడన్నారు.పవన్ కళ్యాణ్ నీ వారాహి ఎక్కడ అని ప్రశ్నించారు.ఎవరికి అద్దెకి ఇచ్చావు ఎంత వస్తున్నాయి అని అడిగారు.చంద్రబాబు పవన్ కళ్యాణ్ లోకేష్ లు మహిళ ద్రోహులు అని అన్నారు.రాష్ట్ర హక్కులు కోసం మాట్లాడని వ్యక్తి పవన్ కళ్యాణ్ అనితెలిపారు.ప్రత్యేక హెూదా కోసం ఎందుకు మాట్లాడవు అని ప్రశ్నించారు. చంద్రబాబు నీ ముఖ్యమంత్రి చేయడం కోసమే పని చేస్తున్న వ్యక్తి పవన్ అని అన్నారు.పొత్తు కోసం మాట్లాడుకోవడం కోసం ఢిల్లీ వెళ్ళాడన్నారు..ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండి పుణ్యశీల,బలసాని మణేమ్మ, యలకల చలపతిరావు,క్లస్టర్ ఇంచార్జ్లు,సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, తదితర పార్టీ నాయకులూ కార్యకర్తలు మరియు నగర పాలక సంస్థ అధికారులు మరియు స్వయం సహాయక సంఘాల అక్కా చెల్లెమ్మలు పాల్గొన్నారు

## నుచ్చుపొద దర్గాకు దారపనేని మిత్ర బృందం రూ.2,71000 విరాళం



పామూరు :ప్రజాపాలన ప్రతినిధి: పామూరు మండలంలోని నుచ్చు పొద గ్రామంలోని దర్గాకు కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని మిత్రబృందం 2,71000,(రెండు లక్షల డెభై ఒక వెయ్యి) రూపాయలు విరాళంగా ఇచ్చారు. తిరగండ్ల దీన్నే గ్రామానికి చెందిన ప్రముఖ బిల్డర్ మల్లెబోయిన బాల బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఈ విరాళాన్ని నుచ్చు పొద గ్రామానికి చెందిన దర్గా కమిటీ సభ్యులు నుచ్చు పొద ఫిషర్ మెన్ సొసైటీ మాజీ అధ్యక్షులు కౌలూరి ఖాజా రహమతుల్లా, కౌలూరి హనీఫ్ లకు అందజేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో విరివిగా విరాళాలు సేకరించి అందజేస్తున్న దారపనేని చంద్రశేఖర్ కు దర్గా కమిటీ తరపున వారు కృతజ్ఞతలు తెలిపారు. మల్లె బోయిన బాల బ్రహ్మయ్య, తూర్పు కోడిగుడ్లపాడు ఎంపీటీసీ బొట్ల నాగార్జున, బొట్ల కోటేశ్వరరావు, బొట్ల నాగేశ్వరరావు తదితరులు విరాళాలు అందజేసిన వారిలో ఉన్నారు.

## పర్సనాలిటీ డెవలప్మెంట్ మోటివేషన్ క్లాసులు





ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: యువజన సర్వీసుల శాఖ కృషి వారి ఆధ్వర్యంలో కేవీఎస్ సిద్ధార్థ ఫార్మసీ కాలేజీ విజయవాడ విద్యార్థిని విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్మెంట్ మోటివేషన్ క్లాసులు నిర్వహించడం జరిగినది యువజన సర్వీసుల శాఖ అసిస్టెంట్ మేనేజర్ శ్రీ నిమ్మగడ్డ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశంలో ప్రకారం గా నేడు సమాజంలో సెల్ఫోన్ టీవీ ఇంటర్నెట్ తదితర టెక్నాలజీల ప్రమేయంతో పెడత్రోవ పడుతున్న యువతను ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులను ఉత్తమ భవిష్యత్తు తీర్చిదిద్దే దిశగా ఆలోచిస్తూ వారి కెరీర్ గార్డెన్స్ మరియు పర్సనాలిటీ డెవలప్మెంట్ తదితర అంశాల్లో అవగాహన తరగతులను హైస్కూల్ నుండి పీజీ వరకు వివిధ స్కూళ్లలో కాలేజీల్లో నిర్వహిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్టు శ్రీపతి జగదీష్ శ్రీమతి తేజవతి మాట్లాడుతూ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసమునకు తగు సూచనలు సలహాలు సూచించి ఉన్నారు కాలేజీ ప్రిన్సిపల్ శ్రీమతి ఆచంట సునీత మాట్లాడుతూ ఇట్లాంటి అవగాహన తరగతులు విద్యార్థులకు నిర్వహించడం ఎంతో అభినందించిదగ్గ విషయం అని తెలిపారు ఇంకా ఈ కార్యక్రమంలో కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీమతి రిహానా డాక్టర్ రమణ ఇతర సిబ్బంది పాల్గొన్నట్లు జిల్లా యువజన సంక్షేమ అధికారి శ్రీ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపి ఉన్నారు.

## మెగా డిఎస్సీ నోటిఫికేషన్ ద్వారా ఉపాధ్యాయ పీఈటీ పోస్టులు భర్తీ చేయాలి: కలెక్టర్ ఢిల్లీ రావుకి వినతి పత్రం



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ మెగా డిఎస్సీ నోటిఫికేషన్ ద్వారా ఉపాధ్యాయ పీఈటీ పోస్టులు భర్తీ చేయాలని విజ్ఞప్తి..గత నాలుగు సంవత్సరాల నుండి డీఎస్సీ నోటిఫికేషన్ రాకపోవడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమంది బిఈడి టిటిసి చదివిన నిరుద్యోగ యువకులు తీవ్రంగా నష్టపోతున్నారు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు అయినా ఒక్క డీఎస్సీ ప్రకటన రాకపోవడంతోవయోపరిమితి మించిపోయి నిరుద్యోగులుగా మారిపోయే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పిఈటి పోస్టు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో నాడు నేడు పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్న నేపథ్యంలో మెరుగైన విద్యను అందించాలంటేఉపాధ్యాయుల పి ఈ టి పోస్టు భర్తీ చేయడం ద్వారానే విద్యార్థులకు నాణ్యమైన మెరుగైన విద్య అందించే అవకాశం ఉంది కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సాక్షిగా 50వేలు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఆంధ్రప్రదేశ్లో ఖాళీగా ఉన్నాయని చెప్పినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఖాళీలపై స్పష్టత ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేయడం ద్వారా తీవ్రంగా నష్టపోతారు ప్రభుత్వం అనుకున్న 100% అక్షరాస్యత సాధించాలని లక్ష్యం నెరవేరాలంటే ఖాళీగా ఉన్నటువంటి ఉపాధ్యాయ పిఈటి పోస్టులు భర్తీ చేయడమే ఏకైక మార్గం ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసే రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కృషి చేయాలని కోరుతూ మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పీఈటీ పోస్టులు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాం..ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు లంక గోవిందరాజులు ఏఐవైఎఫ్ విజయవాడ నగర కార్యదర్శి బెవర శ్రీనివాసరావు ఏఐఎస్ఎఫ్ నాయకులు మంద గళ్ళ సాయి ఉపాధ్యక్షులు కాళ్ల విజయ్ ఐ ఆంజనేయులు కలెక్టర్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది.

## రాష్ట్రంలో విద్యార్థి నిరుద్యోగులకు ఈ ప్రభుత్వం పూర్తిగా అన్యాయం చేసింది: ఏ.ఐ.ఎస్.ఏ నాయకులు మంజునాథ్




అనంతపురం ప్రజాపాలన ప్రతినిధి: నగరానికి విచ్చేస్తున్నటువంటి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారికి వినతి పత్రం అందజేసిన ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ నాయకులు మంజునాథ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యార్థి నిరుద్యోగులను ఇప్పుడున్నటువంటి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరుగుతుంది అధికారంలో రాకముందు జగన్మోహన్ రెడ్డి గారు అనేక హామీలు విద్యార్థి నిరుద్యోగులకు ఇవ్వడం జరిగింది కానీ ప్రభుత్వంలోకి వచ్చినాక ఒకటి అంటే ఒకటి చేయకపోగా ఉన్న వాటిని తీసివేయడం జరుగుతుంది. నిరుద్యోగులకు ప్రతి ఏటా జనవరి మాసంలో జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చినాక ఒక్క సంవత్సరం కూడా సరైన జాబ్ క్యాలెండర్ ఇవ్వకపోవడం చాలా దురదృష్టకరం.ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఉన్నత విద్యపై కక్ష కట్టి ఉన్నత విద్యను పూర్తిగా నాశనం చేసే విధంగా చర్యలు చేపట్టింది ఉదాహరణకు డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలో పీజీ ప్రవేశాలు పొందిన ఏ విద్యార్థి కూడా ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్లు ఇవ్వకుండా ఆపివేయడం జరిగింది.ఆనంతరం జగనన్న విద్యా దీవేన జగనన్న వసతి దీవెన అంటూ తప్పుడు ప్రచారం చేసుకుంటూ విద్యార్థులకు ఇప్పటికీ పూర్తిస్థాయిలో ఏ విద్యార్థి కూడా స్కాలర్షిప్లు ఇవ్వకుండా రాష్ట్రంలోని ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులకు పూర్తిగా అన్యాయం చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో నాయకులు లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏం రాచపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాములవారికి 11 రోజులపాటు ఉభయాలు









అన్నమయ్య జిల్లా :ప్రజాపాలన ప్రతినిధి: చిట్వేలి మండల కేంద్రంలోని మైలపల్లి పంచాయతీ ఎం రాచపల్లి గ్రామంలో మార్చి 30వ తేదీ శ్రీరామనవమి రోజు నుండి ప్రతిరోజు రోజుకు 17 ఇల్లులు చొప్పున పది రోజులపాటు ఉభయలు అత్యంత వైభవంగా రాచపల్లి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని గ్రామస్తులు తెలియజేశారు బ్రాహ్మణ శ్రీ సుబ్బ స్వామి అధ్యక్షతనతో స్వామివారికి రామాలయంలో పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని భక్తులకు పంచామృతం పానకం పులిహెూర గుగ్గులు నైవేద్య ప్రసాదం తదితర ప్రసాదాలు నిర్వహించి గ్రామంలో భక్తులకు పంచి పెట్టడం జరిగింది అనంతరం 11వ రోజు సీతారాముల వారి వివాహం భక్తుల నడుమ మంగళ వాయిద్యాలతో ఘనంగా నిర్వహించి అనంతరం గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వారిని ఊరేగింపుగా తీసుకెళ్తారని ఏం రాచపల్లి గ్రామస్తులు తెలియజేశారు బుధవారం రోజున ఉభయం జరిపించిన వారు అత్యంత వైభవంగా నిర్వహించారని పిల్లలు యువత అంతా కలిసి డోల్లను పిలిపించి ఆనందోత్సాహాల మధ్య ఎగరడం జరిగిందని భక్తులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భక్తులకు బ్రాహ్మణ శ్రీ సుబ్బుస్వామి వారి కుమారుడు భక్తులకు పూజా కార్యక్రమాలు నిర్వహించారని గ్రామ ప్రజలు తెలియజేశారు

## ట్రాక్టర్ రాము ఆధ్వర్యంలో వెల్లంపల్లి ఫౌండేషన్ పేరుతో చలివేంద్రాలు ప్రారంభం







ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ నియోజకవర్గం లో మండు వేసవిని దృష్టిలో పెట్టుకొని 45,46 డివిజన్ల లో అవసరమైన రెండు చోట్ల చలివేంద్రాలను ప్రారంభించడం అభినంద నీయమని పశ్చిమ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు.. వైసిపి నాయకులు ట్రాక్టర్ రాము ఆధ్వర్యంలో. సాయిరాం థియేటర్ ప్రాంతం వద్ద మరియు రాము కోరి వద్ద రెండు చోట్ల ఏర్పాటు చేసిన వేసవి చలివేంద్రములను వెలంపల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో అవసరమైన ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్న ట్రాక్టర్ రామును ఆయన అభినందించారు. చలివేంద్రంల ప్రారంభం సందర్భంగా మజ్జిగను ప్రజలకు వెలంపల్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వైసిపి నాయకులు వెన్నం రజిని కుమార్, గంగవరపు మురళీ, మాగం ఆత్మారామ్, బైపీనేని కోటేశ్వరరావు, దేవర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గులాబ్ హెూటల్ నందు ఇఫ్తార్ విందులో పాల్గొన్న వెలంపల్లి, ఇంతియాజ్, ఖాజా..ఆసిఫ్



ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ నియోజకవర్గం. పవిత్ర రంజాన్ మాసంను పురస్కరించుకుని మహమ్మద్ ఆధ్వర్యంలో గులాబ్ హెూటల్ నందు ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు. పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు. రాష్ట్ర మైనారిటీ వెల్ఫేర్ సెక్రటరీ ఇంతియాజ్, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ షేక్ ఖాజా, క్వాలిటీ ఖాదర్. స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్.. షేక్ ఆసిఫ్ .,ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలి

**విదేశీ యూనివర్సిటీలా రాకను వ్యతిరేకించండి**
**పీ డీ ఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్**



అమరావతి. ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీ డీ ఎస్ యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక శ్రీకృష్ణదేవరాయల విశ్వవిద్యాలయం అకాడమిక్ బిల్డింగ్ లో వైస్ చాన్సలర్ రాజా రెడ్డి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పీ డీ ఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదిశేషు, రాష్ట్ర నాయకులు అఖండ, రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయక, ప్రస్తుత ప్రొఫెసర్లు రిటైర్మెంట్ అవుతున్న రాష్ట్ర ప్రభుత్వం మరియు యుజిసి పోస్ట్ భర్తీ చేయడంలో చాలా నిర్లక్ష్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ప్రొఫెసర్ లేక సరైన బోధన లేక విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురైతున్నారని విశ్వవిద్యాలయాలు పరీక్షల కేంద్రాలుగా మాత్రమే మారాయని, పరిశోధనలు, ఆవిష్కరణలు లేకుండా విశ్వవిద్యాలయాలు ఉన్నాయని అన్నారు. అదేవిధంగా నూతన జాతీయ విద్యా విధానం-2020 భాగంగా దేశంలోకి విదేశీ విశ్వవిద్యాలయాలు, విదేశీ ఉన్నత విద్య సంస్థల ప్రవేశానికి అనుమతిస్తున్నట్లు యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్ చైర్మన్ జగదీష్ కుమార్ ప్రకటించారు. ఈ విదేశీ యూనివర్సిటీ రాక ద్వారా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు మూసివేతకు గురైతారని అన్నారు. ప్రభుత్వ ఉన్నత విద్యను దెబ్బతీసే, పేద మధ్యతరగతి వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే యూజీసీ ముసాయిదను వ్యతిరేకించాలని కోరారు. అదేవిధంగా యూనివర్సిటీలు అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు కేటాయించాలని సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణవే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్ ధనశేఖర్ మొదలైన వారు పాల్గొన్నారు.

## ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహా గర్జన ధర్నాలో సుశీల మార్గాని

**చట్టసభల్లో 50% రిజర్వేషన్లు కల్పించాలి**



రాజమహేంద్రవరం' ప్రజాపాలన ప్రతినిధి: బీసీల మనుగడ రాజకీయ నాయకులకు కేవలం ఓటు హక్కుగానే మిగిలిపోతుంది,బీసీల ఐక్యతతోనే సామాజిక రాజకీయ అభివృద్ధి సాధ్యమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు సుశీల మార్గాని తెలిపారు. ఢిల్లీ జంతర్ మంతర్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు,రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిన బీసీ మహాగర్జనలో సుశీల మార్గాని రాజమండ్రి నుంచి వెళ్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుశీల మాట్లాడుతూ కేంద్రానికి బీసీల క్షేత్రస్థాయి పరిస్థితిని వివరించడానికి మహాధర్నాయే వేదిక అయిందని అన్నారు. రాబోయే ఎలక్షన్స్ కి ముందుగానే బీసీల జన గణన జరగాలని చట్టసభల్లో 50% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేయడం జరిగిందని, బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించమని కోరడం జరిగిందని సుశీల వివరించారు.

## వేటపాలెంలో అంబరాన్నంటిన ఆసరా సంబరాలు



వేటపాలెం, ఏప్రియల్ 04, ప్రజాపాలన : చీరాల నియోజకవర్గపరిధిలోని వేటపాలెంలో, వైయస్సార్ ఆసరా మూడవ విడత సంబరాలు అం బరాన్ని అంటాయి. చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, చీరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కరణం వెంకటేష్, శాసన మండలి సభ్యురాలు పోతుల సునీత తదితర అతిరథమహారథులు, అతిథులుగా హాజరయ్యారు. వేటపాలెం మండలంలోని, మండల ఆఫీస్ వద్ద ఏర్పాటు చేసిన, వైఎస్సార్ ఆసరా 3వ విడత సంబరాల కార్యక్రమం అనంతరం, జగనన్న బడుగువికాసం కింద, మూడు ఆటోల ను ప్రారంభించి, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి తాళాలు అందజేశారు. తొలుత ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైయస్సార్సీపీ ఇన్చార్జి కరణం వెంకటేష్‌బాబు, లకు స్థానిక వైసీపీ నేతలు, కార్యకర్తలు పూల జల్లులు కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో రామన్నపేట సర్పంచ్ రమణమ్మ, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వేటపాలెం ఎంపీడీఓ శర్మ, వేటపాలెం తహసీల్దార్ మహే శ్వరి,ఏపీఎం శ్రీనివాసులు, ఐ.సి.డి.ఎస్.పీడీ ఉమాదేవి, పి.ఎ.సి.ఎస్.అధ్యక్షులు అండ్ ఆర్‌బికె చైర్మన్ పల్లప్రోలు శ్రీనివాసరావు, జిల్లా వ్యవ సాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ లేళ్ల శ్రీధర్, మాజీ సర్పంచ్ కట్టా గంగయ్య, మాజీ సర్పంచ్ కట్టా జార్జ్ సామ్యూల్, మాజీ సర్పంచ్ చుండూరు వాసు, అందే కృష్ణ, బొడ్డు సుబ్బా రావు, జంగిలి రాముడు, నంగు ప్రభాకర్ రెడ్డి, వేటపాలెంలోని ముఖ్యనాయకులు,నియోజకవర్గంలోని నాయకులు, కా ర్యకర్తలు,డి ఆర్ డి ఎ సిబ్బంది, జగనన్న అభిమానులు, కరణం అభిమానులు తది తరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా ఆవిర్భావ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు




బాపట్ల జిల్లా ప్రజా పాలన ఏప్రిల్ 4.: మంగళవారం జిల్లా ఆవిర్భావ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో బాపట్ల రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బిల్డర్లు, కాంట్రాక్టులు కలిసి భారీ ఎత్తున ఫ్లెక్సీలు, కార్యక్రమానికి సంబంధించిన అనేక పనులను వీరే చేస్తున్నారు. వైఎస్ఆర్సిపి పార్టీలో ఉన్న క్యాడర్ ఏ ఒక్క వ్యక్తి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోవడంపై బాపట్లలో తీవ్ర చర్చిని అంశంగా మారింది. ఇప్పటివరకు చేపట్టిన ప్రతి కార్యక్రమంలో వైసిపి నాయకులు ప్రజాప్రతినిధులు సంయుక్తంగా నిర్వహించారు. ఇప్పుడు జరుగుతున్న ఆవిర్భావ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు జిల్లాలో ఉన్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు బిల్డర్లు కాంట్రాక్టులు చేతులకి పగ్గాలు అప్పగించి నడుపుతున్నారని ప్రజలందరూ పలు విధాలుగా చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమానికి ఊహించని విధంగా ప్రజలు రాలేదని వచ్చిన ప్రజలు వివిధ రకాలైన సాంస్కృతి కార్యక్రమాలు, నాట్యాలను ఆనందించడానికి వచ్చారని ప్రజలందరూ అనుకుంటున్నారు. ఏది ఏమైనా వైయస్సార్సీపి పార్టీలో ఉన్న నాయకులు కార్యకర్తలు అసమ్మతి వ్యక్తపరుస్తున్నారు.

# విభిన్న ప్రతిభావంతులలో ఆత్మస్థైర్యం నింపేలా సంక్షేమ కార్యక్రమాలు అమలు

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు**

**ఎమ్మెల్యే చేతులమీదుగా దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ**



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : విభిన్న ప్రతిభావంతులలో ఆత్మస్థైర్యం నింపేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ఏపీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా డివిజన్లలో పర్యటించిన ఎమ్మెల్యేని ఉపకరణాల కోసం పలువురు దివ్యాంగులు విన్నవించడం జరిగింది. స్పందించిన ఆయన విభిన్న ప్రతిభావంతుల, టి.జి. మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి ముగ్గురికి మూడు చక్రాల సైకిళ్లు, ఒక వీల్ చైర్, నలుగురికి వినికిడి యంత్రాలు మంజూరు చేయించారు. మంగళవారం ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనములో మల్లాది విష్ణు చేతులమీదుగా ఉపకరణాలను అందజేశారు. రాష్ట్రంలో 3 శాతం ఉన్న దివ్యాంగుల రిజర్వేషన్ ను 4 శాతానికి పెంచిన ఘనత ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని మల్లాది విష్ణు పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వెనువెంటనే దివ్యాంగులకు నెలవారీ పెన్షన్ ను రూ.3 వేలకు పెంచినట్లు మల్లాది విష్ణు తెలిపారు. సెంట్రల్ నియోజకవర్గానికి సంబంధించి 2,911 మంది దివ్యాంగులకు ప్రతినెలా క్రమం తప్పకుండా ఇంటి వద్దకే పింఛన్ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగులలో మనోధైర్యం పెంచేందుకు ఏటా క్రీడా పోటీలను కూడా జగనన్న సర్కారు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మనో సంకల్పం ముందు వైకల్యం అవరోధం కాదని, మనోధైర్యమే విజయానికి అసలైన సాధనమని మల్లాది విష్ణు పేర్కొన్నారు. దివ్యాంగుల ఆత్మగౌరవం నిలబెట్టే ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వమని పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మల్లాది విష్ణు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన చేసిన మేలుకు జీవితాంతం రుణపడి ఉంటామని తెలియజేశారు.

## టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డికి, చీరాల వైసిపి నేతల వినతి

**చీరాలనగర్ చెన్నకేశవ స్వామి ఆలయంలో కళ్యాణ మండప నిర్మాణానికై విజ్ఞప్తి**

**సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా సన్మానించిన చీరాల వైసిపి నేతలు**

**చైర్మన్ సుబ్బారెడ్డి సాను కూలంగా స్పందించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన నేతలు**



చీరాల, ఏప్రియల్ 04, ప్రజాపాలన : చీరాల నియోజకవర్గ పరిధిలోని, చీరాల మండలం చీరాల నగర్ పంచాయతీ నందలి, అత్యంత పురా తన దేవాలయమైన, చెన్నకేశవ స్వామి ఆలయ ఆవరణలో, కళ్యాణ మండపం ఏర్పాటు చేయించాలని, చీరాల ప్రాంత వైసిపి నేతలు, వైవి సుబ్బారెడ్డికి విజ్ఞప్తి చేశారు. చీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి చొరవతో, వైసిపి చీరాల ఇన్చార్జి వెంకటేష్ బాబు సూచన లననుసరించి, టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డిని, విజయవాడలోని కార్యాలయంలో కలిసి,వినతిపత్రంఅందజేశారు. సుమారు 15వేల మందికి పైగా ఉన్న గ్రామస్తులు, చిన్నపాటి శుభకార్యాలు చేసుకునేందుకు, చీరాల నగర్‌లో కనీసవసతులు లేక, ఇబ్బందులు పడుతున్నారని సుబ్బా రెడ్డికి తమ ఆవేదన వ్యక్తం చేశారు.దేవాలయానికి స్థలము ఉన్నా, ఆదాయము లేక కళ్యాణ మండప నిర్మాణం, తమ శక్తికి మించిన భారం అని, టిటిడి ద్వారా తమరి సహాయం చేయాలని, వై వి సుబ్బారెడ్డి కి విన్నవించారు. చీరాల నగర్ పంచాయతీ పరిధిలోని, చెన్నకేశవ స్వామి దేవస్థానంలో కళ్యాణ మండ పం, రూములు ఏర్పాటు చేయించేందుకు, తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా, ఆర్థిక సహాయం అందించేలా, తగిన చర్యలు తీసుకోవాలని, వై.వి.సుబ్బారెడ్డి కి విజ్ఞప్తి చేశా రు. వెంటనే స్పందించిన టీటీడీ ఛైర్మన్ సుబ్బారెడ్డి, తప్పనిసరిగా ఏర్పాటు చేయి స్తానని, హామీ ఇవ్వటంతో, చీరాల వైసిపి నేతలు హర్షం వ్యక్తం చేశారు.టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ని కలిసిన వారిలో, చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి. రమణారెడ్డి, ఆసోది అంకాళ రెడ్డి, బక్కా.చిన అద్దంకి రెడ్డి, బక్క శివప్రసాద్ రెడ్డి, కావూరి యదలా రెడ్డి, చందు, ప్రసాద్ రెడ్డి, మహేష్ రెడ్డి, వివిధ గ్రామాల పెద్దలు, తదితరులు, ఆయా రంగాల ప్రముఖులు ఉన్నారు.

## మారుతున్న రాజకీయ ముఖచిత్రం..

**(మొదటి పేజీ తరువాయి)**

మిత్రపక్షమైన జనసేన తమ పార్టీతో సంబంధాలపై చర్చించడానికి వస్తే అపాయింటుమెంటు ఇచ్చేవారని, ఆయన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు దూతగా ఓ రాయబారానికి వచ్చాడన్న సమాచారం మేరకే బీజేపీ అధిష్టానం పవన్ కల్యాణ్‌కు సమయం ఇవ్వడం లేదన్న ప్రచారం జోరుగా సాగుతోంది. 2019 ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీతో జగకట్టిన చంద్రబాబు .. ప్రధాని మోదీపైనా, బీజేపీ నాయకత్వంపైనా ఘాటైన విమర్శలు చేశారు. ఆ తర్వాత పరిస్థితులు మారిపోవడంతో ఇపుడు టీడీపీ అధినేత బీజేపీకి దగ్గరవ్వాలని భావిస్తున్నారు. అటు పవన్ కల్యాణ్ కూడా ఏపీలో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలవద్దని బలంగా కోరుకుంటున్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి కూటమిగా 2024 అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొంటే వైసీపీని గద్దె దింపవచ్చని జనసేన అధినేత భావిస్తున్నారు. అదేసమయంలో ఇలా మూడు పార్టీలు కలిసి వెళ్ళడం వల్ల ఏపీ అసెంబ్లీ ఎన్నికలతోపాటే జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి లాభిస్తుందని పవన్ కల్యాణ్ బీజేపీ అధిష్టానానికి నచ్చజెప్పేందుకే ఢిల్లీ వెళ్ళినట్లు తెలుస్తోంది. అయితే చంద్రబాబుతో కలిసేందుకు బీజేపీ అధినేతలు సిద్దంగా లేనట్లు సమాచారం. ఏపీలో సీట్లు రాకపోయినా ఫరవాలేదు కానీ చంద్రబాబుతో మళ్ళీ జతకట్టవద్దని బీజేపీ నేతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక పవన్ కల్యాణ్ పార్టీ ఇటీవలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి మొండిచేయి చూపించిందని ఏపీ బీజేపీ నేతలు తమ అధినేతలకు ఇదివరకే నివేదిక ఇచ్చారు. తిరుపతి ఎంపీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికతోపాటు ఇటీవల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన పార్టీ వర్గాలు తెలుగుదేశం పార్టీ విజయానికి పని చేశారని, అందువల్లే బీజేపీ సిట్టింగు సీటైన ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గాన్ని కోల్పోయామని ఏపీ బీజేపీ నేతలు తమ అధినాయకత్వానికి చెప్పుకున్నారు. దాంతో పాటు గత కొన్నాళ్ళుగా టీడీపీతో కలిసి వచ్చే ఎన్నికలను ఎదుర్కొనేందుకు పవన్ కల్యాణ్ సిద్ధమవుతున్న సంకేతాలు చాలా బలంగా ప్రజల్లోకి వెళ్ళాయి. ఉత్తరాంధ్ర జనసేన ఓటు బ్యాంకు పూర్తిగా టీడీపీ వైపు మళ్ళింది. ఈ పరిణామాలనన్నింటినీ పరిగణలోకి తీసుకున్నందు వల్లనే పవన్ కల్యాణ్‌ను వదులుకునేందుకు బీజేపీ పెద్దలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే 2024 ఎన్నికలు వైసీపీ వర్సెస్ టీడీపీ-జనసేన అలియెన్స్ మధ్య జరగడం ఖాయంగా కనిపిస్తోంది. జనసేన, బీజేపీ మధ్య స్నేహం దెబ్బతింటే టీడీపీ-జనసేన కూటమికి దగ్గరయ్యేందుకు ఉభయ కమ్యూనిస్టు పార్టీలు కాచుకుని వున్నాయి. దాంతో 2024 ఎన్నికల నాటికి ఏపీ రాజకీయ ముఖచిత్రం మారిపోవడం ఖాయంగా కనిపిస్తోంది.

## సృజనాత్మకత పెంపొందించుకొని లక్ష్యాలను సాధించండి: వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి



గుంటూరు ప్రజాపాలన ప్రతినిధి: బాల బాలికలు సృజనాత్మకతను పెంచుకొని లక్ష్యాలను, గమ్యాలను, సాధించడానికి శాస్త్రీయ భావజాలంతో కృషి చేయాలని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 4వ తేదీన గుంటూరులోని పెన్షనర్స్ భవన్ లో జరిగిన అమరావతి జాతీయఒలంపియాడ్ 4వ అవార్డుల ప్రధానోత్సవా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డిహాజరైనారు. ఈ సందర్భంగా వల్లంరెడ్డి లక్ష్మణ్ రెడ్డి ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థి స్వప్నాలను కనాలని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. మహనీయుల జీవిత చరిత్రలను అధ్యయనం చేసి వారి అడుగుజాడలలో పయనించాలన్నారు. అమరావతి జాతీయ ఒలంపియాడ్ ఫౌండేషన్ తెలుగు రాష్ట్రాలలో దాదాపు 100 విద్య సంస్థలలో గణితం,జనరల్ నాలెడ్జ్, సైన్సు,డ్రాయింగ్, చేతిరాత పరీక్షలు పదివేల మంది బాలబాలికలకు నిర్వహించి వారిలో ప్రతిభగల 109 మంది విద్యార్థిని విద్యార్థులను గుర్తించి నేడు బహుమతులు అవార్డులను అందజేయడం గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా 42 మంది ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి వారిని గురుదేవోభవ అవార్డులతో సత్కరించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో అమరావతి ఒలంపియాడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డి. లక్ష్మణ్, అవగాహన కార్యదర్శి కొండా శివరామి రెడ్డి, తెలుగు భాష ఉద్యమ నేత డాక్టర్ వి.సింగారావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పి పద్మావతి, విద్యావేత్తలు ఆర్వీ రామకృష్ణ, ఉదయ సవారిముత్తు, కే. సంజీవరెడ్డి, పి. కృష్ణమోహన్, జి శ్రీనివాస్ రెడ్డి, షేక్ మహబూబ్ హుస్సేన్, జాన్ బిట్రు మేరీ తదితరులు ప్రసంగించారు.

## బంగ్లాదేశ్‌లోని ప్రముఖ వస్త్ర మార్కెట్‌లో అగ్నిప్రమాదం



ఢాకా : బంగ్లాదేశ్‌లోని ప్రముఖ వస్త్ర మార్కెట్ సముదాయంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. మంగళవారం ఉదయం 6.10 గంటలకు ఢాకాలోని బంగా బజార్‌లో మంటలు ప్రారంభమయ్యాయని స్థానిక అగ్నిమాపక సేవల అధికారి రఫీ అల్ ఫరూక్ తెలిపారు. ఈ మార్కెట్ సముదాయంలో సుమారు 3వేల దుకాణాలు ఉంటాయని అన్నారు. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని చెప్పారు. సుమారు 600 మంది అగ్నిమాపక సిబ్బందితో పాటు సైన్యం మంటలను ఆర్పేందుకు యత్నిస్తోంది. బంగాబజార్‌తో పాటు పక్కనే ఉన్న మూడు షాపింగ్ మాల్స్ పూర్తిగా దగ్ధమయ్యాయని అధికారులు తెలిపారు. మంటలు ఎలా వ్యాపించాయన్న దానిపై సమాచారం లేదని అన్నారు. టామీ హిల్ ఫిగర్ వంటి పలు వెస్టర్న్ ఫ్యాషన్ బ్రాండ్‌లకు ఇక్కడి నుండి దుస్తులు వెళుతుంటాయి. మరికొన్ని రోజుల్లో రంజాన్ ఉన్నందున పెద్దఎత్తున వ్యాపారం జరుగుతుందని భావించామని.. అయితే ఈ ప్రమాదం తమకు నష్టాన్ని మిగిల్చిందని దుకాణదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

మీ వార్తకు మీరే యజమాని..!

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :

1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
బుధవారం 05, ఏప్రిల్ 2023

## ప్రజాస్వామ్యానికి చీకటి కోణం!

“భారత్‌లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది”. ఇంటా బయటా ఇప్పుడు బలంగా వినిపిస్తున్న వ్యాఖ్య ఇది. రాహుల్ గాంధీ ఇటీవల బ్రిటన్‌లో చేసిన ఇదే తరహా వ్యాఖ్య రాజకీయ దుమారాన్ని రేపుతోంది. పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని ఆఘమేఘాల మీద రద్దుచేయటంతో మన ప్రజాస్వామ్యం నాణ్యతపై సందేహాలు వ్యక్తంచేసే గొంతుకలు పెరుగుతున్నాయి. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ఇప్పుడు విమర్శిస్తున్న విపక్షాలు తాము అధికారంలో ఉన్నప్పుడు ఆ ప్రమాదం పొంచి ఉందంటే ఒప్పుకోవు. పార్టీలు అవసరార్థం చేసే విమర్శలతో సంబంధం లేకుండా మన ప్రజాస్వామ్య పయనాన్ని అంచనా వేయటం ఇప్పుడు అత్యవసరం. ప్రముఖ సోషియాలజిస్టు మైఖల్ మాన్ 2004లో ప్రజాస్వామ్య చీకటి కోణం (ద డార్క్ సైడ్ ఆఫ్ డిమాక్రసీ) అనే గొప్ప పుస్తకాన్ని రాశారు. ప్రజాస్వామ్య పరంగా మనకిప్పుడు ఆదర్శంగా ఉన్న దేశాలు గతంలో పాల్పడిన దారుణాలను చాలా ప్రభావంతంగా మాన్ విశ్లేషించారు. చాలా దేశాలు బహుళ జాతులను, భాషలను, సంస్కృతులను రూపుమాపి ఒక రకమైన ఏక జాతి ఆధిపత్యాన్ని స్థాపించాయి. అభివృద్ధి చెందిన దేశాల చరిత్రను తరచిచూస్తే ఈ చేదు నిజం కనపడుతుంది. ఇందుకు సంబంధించిన చాలా ఉదాహరణలు మాన్ పుస్తకంలో దొరుకుతాయి. సాంస్కృతికంగా భిన్నత్వం కలిగిన సమూహాలను (ఎథ్నిక్ నేషనాలిటిస్) అవసరమైన చోట్ల హింసాత్మకంగా అస్తిత్వం లేకుండా చేశాయి. కొద్దో గొప్పో మిగిలిపోయిన చోట్ల ఆ సమూహాలు ప్రభావ రహితంగా ఉండిపోయాయి. ఫ్రాన్స్, జర్మనీ, బ్రిటన్‌లో కూడా ఇలాంటి దారుణాలు జరిగాయి. కిందటి శతాబ్దంలో వివిధ దేశాల్లో జరిగిన ఇలాంటి దారుణాల్లో ఏడు కోట్ల మంది చనిపోయారు. అంతకు ముందు శతాబ్దాల్లో జరిగిన ఘాతుకాలను లెక్కలోకి తీసుకుంటే భయంకర విషాద చిత్రం మనకు కనపడుతుంది. అమెరికా, ఆస్ట్రేలియా ఖండాల్లో అడుగుపెట్టిన శ్వేతజాతీయులు జాతి ఆధిక్యతతో కూడిన ప్రజాస్వామ్యాన్ని స్థాపించుకుని అక్కడి స్థానికులను దాదాపుగా లేకుండా చేశారు. అనాగరిక చేష్టల కారణంగా స్థానిక అమెరికన్లను తుదముట్టించక తప్పలేదని ఒకనాటి అమెరికా అధ్యక్షుడు టామస్ జఫర్‌సన్ (1801–1809) ఆనాటి దారుణ హత్యాకాండని సమర్థించారు. వందేళు గడిచిన తర్వాత మరో అధ్యక్షుడైన థియడొ రోజవెల్ట్ (1901–1909) కూడా అదే పాటపాడారు. స్థానికులను రూపుమాపటం చాలా మేలు చేసిందనీ అనివార్యంగానే దానికి పాల్పడాల్సి వచ్చిందని వ్యాఖ్యానించారు. ఆ తర్వాత 40 ఏళ్లకు నాజీ పారా మిలటరీ విభాగానికి అధిపతి అయిన హైన్రిక్ హిమ్లర్ సైతం అలాంటి వ్యాఖ్యలే చేశారు. నూతన జీవితాన్ని సృష్టించటానికి శవాల గుట్టల మీదుగా నడవాల్సి వచ్చిందనీ అది గొప్పతనం తమకు విధించిన శాపమనీ చెప్పుకొన్నాడు. ఆధునికత, ప్రజాస్వామ్యం బలంగా వేళ్లూనుకున్న అనేక దేశాల చరిత్రను పరిశీలించిన మాన్ ఒక విలువైన విషయాన్ని చాలా స్పష్టంగా చెప్పారు. ప్రజాస్వామ్యంలో మెజారిటీ ప్రజల పేరుతో మైనారిటీ ప్రజా సమూహాలపై నియంతృత్వం నెలకొల్పే అవకాశం ఎప్పుడూ పొంచి ఉంటుందని అన్నారు. జాతి ఆధిక్యత, ఆధిపత్య భావనలతో కూడిన సంకుచిత ప్రజాస్వామ్యం మెజారిటీ నియంతృత్వానికి దారితీస్తుంది. భిన్నత్వంతో కూడిన సమూహాలున్న దేశాల్లో ఆ నియంతృత్వం అమలైన పక్షంలో ఫలితాలు దారుణంగా ఉంటాయని మాన్ విశ్లేషించారు. అందుకే అయిదారేళ్ల నుంచి ప్రపంచ వ్యాప్తంగా మెజారిటేరియన్ డిమాక్రసీ విషఫలితాల గురించే చర్చలు నడుస్తున్నాయి. సాంస్కృతికంగా భిన్నమైన సమూహాలను రూపుమాపటానికి ఒక భావజాలం అవసరమవుతుంది. జాతి ఆధిక్య భావనల ఆధారంగా చెలరేగిన, ఇప్పటికీ చెలరేగుతున్న ఈ భావజాలం ప్రజాస్వామ్య యుగంలోనే పుట్టింది. ఎథ్నొ నేషనలిజంగా దీన్ని చెప్పుకోవచ్చు. విశాల దృక్పథం ఈ నేషనలిజానికి ఉండదు. నిన్నమొన్నటి వరకూ మనందరికీ దేశంలో పరిచితమైన జాతీయ వాదానికి ఈ అర్థం లేదు. భిన్న జాతులకు సమాన హక్కుల విషయమై హామీ ఇచ్చేదిగానే దాన్ని భావించారు. అణగారిన జాతులకు ప్రత్యేక హక్కులు కల్పించటం కూడా ఇందులో ప్రధానంగా ఉండేది. సంకుచిత ఎథ్నొ నేషనలిజం కొన్ని పరిస్థితుల్లో దారుణమైన హింసకు పురిగొల్పుతుంది. దీన్నే ఎథ్నిక్ క్లెన్‌జింగ్‌గా పిలుస్తున్నారు. ఇట్లాంటి ఎథ్నొ నేషనలిజం భారత్‌లో బలపడుతోందా? అని ప్రశ్నించుకుంటే సమాధానం అవుననే వస్తుంది. ప్రజాస్వామ్యం అంటే ప్రజల ప్రాతినిధ్యంతో కూడిన పాలన. మరి ప్రజలంటే ఎవరు? ప్రజలంటే రెండు నిర్వచనాలు ఉన్నాయి. గ్రీకు భాషలో డిమోస్ అంటే సాధారణ ప్రజలు. అంటే భిన్న సంస్కృతులకు చెందిన వారందరూ ప్రజలే. జాతి ఆధిక్యత చూపకుండా సాధారణ ప్రజలందరి ప్రాతినిధ్యం, ఆమోదంతో నడిచేది ప్రజాస్వామ్య పాలన. గ్రీకులోనే ప్రజలకు సంబంధించి ఇంకో పదం కూడా ఉంది. అదే ఎథ్‌నోస్. అంటే ఒక నిర్దిష్ట జాతి. దానికి చెందిన ప్రజా సమూహం. ఉమ్మడి సంస్కృతిని, వారసత్వాన్ని ఈ సమూహం కలిగి ఉంటుంది. ఈ సంస్కృతి, వారసత్వాన్ని ఘనంగా ఊహించుకుని తనని తాను ఒక విశిష్ట జాతిగా భావించుకుంటుంది. భావన వరకే ఈ విశిష్టత పరిమితమైతే ఏ ఇబ్బంది ఉండదు. కానీ వనరులు, రాజ్యాధికారం కేవలం తమకే ఉండాలని ఒక జాతి ఎప్పుడైతే భావిస్తుందో అందరు పౌరులూ సమానులేనన్న భావన ప్రాధాన్యం కోల్పోతుంది. బహుళత్వ భావనకు గుర్తింపు ఉండదు. మరి భిన్న సంస్కృతులు కలిగిన పౌరుల సంగతేమిటి? వారు దేశం విడిచి వెళ్లాలా? అన్ని సందర్భాల్లో అక్కర్లేదు. కానీ సమాన హక్కులతో జీవించలేరు. తమ సంస్కృతిని ప్రచారం చేసుకోలేరు. రాజ్యాధికారంలో సముచిత వాటాను కోరుకోలేరు. అన్ని విధాలుగా మెజారిటీ జాతి ఆధిపత్యాన్ని అంగీకరిస్తూ ద్వితీయశ్రేణి పౌరులుగా ఉండాలి. అలా ఉన్నచోట హింసపాలు తక్కువగా ఉంటుంది. కానీ తరతరాలుగా నివసిస్తున్న దేశంలో తమకూ హక్కులు ఉన్నాయనీ, తమ సంస్కృతినీ భాషనీ కాపాడుకుంటామని మైనారిటీలు ఎక్కడైతే సాహసంగా ముందుకు వస్తారో అక్కడ హింస మొదలవుతుంది. ఏరివేతలు ఆరంభమవుతాయి. ఈ ఏరివేతల క్రమాన్ని ప్రజాస్వామ్యపు చీకటి కోణంగా మాన్ వర్ణించారు. జాతి ఆధిక్యతలే కాకుండా భావజాల ఆధిక్యతల కోసం జరిగిన హింసను కూడా మాన్ పరిగణనలోకి తీసుకున్నారు. అందుకే బాధితులందరూ మతపరమైన, జాతిపరమైన మైనారిటీలే కానక్కరలేదు. నాజీయిజం, ఫాసిజాలకు బలైపోయిన వారందరూ మైనారిటీలు కాదు. సోషలిస్టు సమాజ నిర్మాణం పేరుతో ఎందరినో వర్గ శత్రువులుగా భావించి మరణ శిక్షలు అమలుచేశారు. సంకుచిత నేషనలిస్టులకు మరొక లక్షణం ఉంటుంది. అసమ్మతిని వారు సహించరు. తాము ప్రవచించే జాతీయ వాదంతో విభేదించే వారిని దేశద్రోహులుగా ముద్ర వేస్తారు. జాతి వ్యతిరేక శక్తులుగా విమర్శిస్తారు. మరెన్నో రూపాల్లో వేధింపులు ఉంటాయి. మైఖల్ మాన్ వర్ణించిన ప్రజాస్వామ్యపు చీకటి కోణం ప్రస్తుత భారత్‌కు ఎంత మేరకు వర్తిస్తుందని చూస్తే పరిస్థితి అంత ప్రమాదకర స్థాయిలో లేదని చెప్పొచ్చు. ఇతర దేశాలకు సంబంధించి మాన్ పేర్కొన్న ఊచకోతలు, దారుణాలు, హత్యాకాండలు చాలా భారీ సంఖ్యలో దీర్ఘకాలం జరిగినవి. భారత్‌లో అంత సుదీర్ఘకాలం దారుణాలు జరగలేదు.

# విస్తరిస్తున్న మతోన్మాద జాడ్యం

ఇటీవల జరిగిన గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ ఎన్నికల్లో ఫలితాలు లౌకికవాద, ప్రజాస్వామ్య, సామ్యవాద శక్తులకు ప్రోత్సాహకరంగా ఉన్నాయి. ముఖ్యంగా ఢిల్లీ నడిబొడ్డులో ఆప్ జెండా ఎగురవేయడం ఒక చారిత్రాత్మకమైన ఘటనే. ఎందుకంటే ఢిల్లీ దగ్గర దగ్గర హిమాచల్ ప్రదేశ్ శాసనసభ అంత నిడివి గలది. ఢిల్లీ నుండి ప్రధానమంత్రి పరిపాలన చేస్తున్నాడు. కానీ ఆయన ప్రభావం ఏమి లేదు. అయితే ఆప్ పార్టీ పారిశుద్ధ్యం, డ్రైనేజీ సిస్టం, విద్యుత్తు మరియు లౌకికవాద విధానాలు, యువతకు ప్రోత్సాహం వంటి చర్యల వల్ల అది విస్తరిస్తుంది. ముఖ్యంగా అమ్ ఆద్మీ పార్టీ పంజాబ్‌లో పాగా వేయడం, గోవాలో విస్తరించటం, గుజరాత్‌లోనూ దాని ప్రభావాన్ని చూపడం ఒక గుణాత్మకమైన మార్పుగానే మనం చెప్పొచ్చు. అయితే అమ్ ఆద్మీ పార్టీ సామాజిక సంస్కరణల పట్ల బలంగా ఆచరణాత్మకమైన విధానాలు లేకపోవడంతో ముస్లింలు, దళితులు కాంగ్రెస్ వైపే ఉన్నట్లు మనకు అర్థమవుతుంది. అయితే గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఓట్లతో అమ్ ఆద్మీ పార్టీ జాతీయ పార్టీ హోదా దక్కించుకుంది. ఏదైనా ఒక పార్టీకి జాతీయ హోదా రావాలంటే సాధారణ ఎన్నికల్లో కనీసం నాలుగు రాష్ట్రాల్లో పోలైన ఓట్లలో ఆరు శాతం చొప్పున ఓట్లు పొందాలి లేదా ఏవైనా నాలుగు రాష్ట్రాల నుంచి 11 లోక్‌సభ స్థానాలు సాధించాలి. అయితే ఇప్పుడు అమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీ, పంజాబ్‌లో అధికారంలో ఉండగా గోవా అసెంబ్లీ ఎన్నికల్లో రెండు స్థానాలు మరియు 6% ఓట్లు దక్కించుకుంది. ఇప్పుడు గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఐదు స్థానాలు గెలిచి 12 శాతం ఓట్లు సాధించింది. దీంతో జాతీయ పార్టీగా అవతరించేందుకు అర్హత సాధించింది. అయితే ఒక జాతీయ పార్టీగా ఆవిర్భవించిన సందర్భంగా నైనా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రతిపాదించిన కుల నిర్మూలన సిద్ధాంతాన్ని స్వీకరించినట్లయితే దళితుల్లో ఆ పార్టీ మరింతగా చొచ్చుకుపోయే అవకాశం ఉంది. ప్రధానంగా గుజరాత్‌లో ఇంకా అస్పృశ్యత తాండవిస్తూనే ఉంది. మద్యం ఏరులై పారుతుంది. గుజరాత్ మత్తు మందులకు అడ్డాగా ఉంది. ముస్లింలను ఊచకోత కోసిన మరకలు ఇంకా చెరగలేదు. ఈ పెట్టుబడి దారి సామాజిక వ్యవస్థలకు అది కేంద్రంగా ఉంది అదానీ గ్రూప్, అంబానీ గ్రూపులు గుజరాత్ కేంద్రంగానే ఎదుగుతున్నాయి. మోతీలాల్ ఓస్వాల్ నివేదిక ప్రకారం దేశీయంగా అగ్రశ్రేణి 100 సంస్థలు 2017–22 మధ్యకాలంలో ఏకంగా 92.2 లక్షల కోట్లు సంపదను సృష్టించాయని పేర్కొంది. ఈ సంపదలో రిలయన్స్ ఇండస్ట్రీస్‌ను మించి రెండు అదాని గ్రూప్ కంపెనీలు 2022 అత్యంత ధనికుల జాబితాలో చేరాయి. అదానీ ప్రపంచంలోని అత్యంత ధనికుల జాబితాలో 155.7 బిలియన్ డాలర్ల నికర విలువలతో రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు. ఆ ఆర్థిక కార్పోరేట్ దోపిడీ మోడీ, అదాని కాంబినేషన్లో జరిగిందే. మరో ప్రక్క అమ్ ఆద్మీ పార్టీ యువతకు ఉద్యోగాలు, మెరుగైన విద్య, వైద్యం, దీనికి తోడు ఉచిత విద్యుత్తు ప్రజలను ఆకర్షిస్తున్నాయి. మరి



ముఖ్యంగా ఢిల్లీ పాఠశాల బోధనా పాఠాలలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్రను పెట్టడం చాలా ఆకట్టుకుంది, బి.జె.పి.కి ఇటువంటి పథకాలేమీ లేవు. అది మతోన్మాదాన్ని, కార్పోరేట్ విధానాల్ని ద్వంద్వంగా పెంచుతుంది. మరో ప్రక్క హిమాచల్ ప్రదేశ్‌లో ప్రియాంక గాంధీ ప్రచారం కలిసి వచ్చిందని చెప్పక తప్పదు. కాంగ్రెస్ పార్టీ అక్కడ లక్ష మందికి ఉద్యోగాలు ఇస్తామని మహిళలకు నెలకు 1500 చొప్పున పింఛన్ చెల్లిస్తామని వాగ్దానం చేసింది. అది ఆ పార్టీకి ఓట్ల శాతాన్ని పెంచింది. ప్రధానమంత్రి అగ్నివీర్ పథకాన్ని హిమాచల్ ప్రదేశ్‌లో యువకులు నిరాకరించారు. బి.జె.పి.యొక్క మతోన్మాద విధానాలు, భారత రాజ్యాంగాన్ని దెబ్బతీసే కుతంత్రాలను మొత్తం భారతదేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీలు అర్థం చేసుకుంటున్నారని ఎన్నికల వల్ల మనకు అవగతం అవుతుంది. గుజరాత్ గెలుపులో అంత రాజకీయ నీతి లేదు. మోడీ, అమిత్ షాలు తమ పరువు కాపాడుకోవడానికి అనేక అవినీతి కార్యక్రమాలు నిర్వహించి గెలుపును సాధించారు. ముస్లింలకు ఒక్క సీటు కూడా ఇవ్వకపోవడం అనేది భారత రాజ్యాంగానికి విరుద్ధమైన విషయం. ముస్లింలు కూడా భారతదేశంలోనే పుట్టి భారతదేశంలోనే పెరిగారు. వారు విదేశీయులు కాదు. ముస్లింల యొక్క సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్ని కులాల వారు వినియోగించుకుంటూనే ఉన్నారు. ముస్లింలకు వ్యతిరేకంగా, దళితులకు వ్యతిరేకంగా కూడా మేము హిందువుల ఓట్లను సమీకరించగలం అనే భావాన్ని బి.జె.పి. విస్తృతం చేయాలని ప్రయత్నం చేస్తుంది. ముస్లింలకు, క్రైస్తవులకు, బౌద్ధులకు వ్యతిరేకంగా ఆర్.ఎస్.ఎస్., విశ్వహిందూ పరిషత్ పెద్ద ఎత్తున వ్యతిరేక ప్రచారం చేస్తుంది. దానివల్ల హిందువులు మొత్తం సమాజం నుంచి వేరు పడుతున్నారని గుర్తించలేకపోతున్నారు. నిజంగా రాజకీయంగా హిందువులు ఇప్పుడు అభద్రతలో ఉన్నారు. ఎందుకంటే వారు రాజ్యాంగ వ్యవస్థలో జీవిస్తున్న వారికి భిన్నంగా రాజ్యాంగేతర శక్తులుగా జీవిస్తున్నారు. వీరిలో కల్తీ వ్యాపారస్తులు, నల్లధనం నిల్వదారులు, స్మగ్లర్లు, మాఫియాలు, దొంగ బాబాలు పెరుగుతున్నారు. హిందూ రాజకీయవాదం రాను రాను ఉద్రేక భావాలను రెచ్చగొట్టేదిగాను, ఇతరులను ద్వేషించేదిగాను, సామరస్యం లేనిది గాను, ఒకే హిందూ మతంలో అనేక మత శాఖల వైరుధ్యాల సంఘర్షణలతోనూ, కుల చిచ్చులను ముట్టించేదిగాను, స్త్రీలను నిరంతరం అణిచివేసేదిగాను, దళితులపై దాడులు చేసేదిగాను మారిపోతూ వస్తున్నది. దీనివల్ల హిందూమతానికి ఉండే పరపతి భారతదేశంలోనే కాక మొత్తం ప్రపంచంలో తగ్గిపోతుంది. హిందూమతంలో కొత్తగా చేరే వారు లేరు. హిందూమతం నుండి పారిపోయే వారి సంఖ్య ఎక్కువ అవుతుంది. ఇకపోతే మరోపక్క ముఖ్య రంగాలైన డబ్బు, కులం, మతం, ఆహారం, అలవాట్లు, అవసరాలను అడ్డుపెట్టుకొని దేశ యువతను, ప్రజల ఆలోచనలను పక్కదారి పట్టించే కుట్ర బ్రిటీష్ కాలం నుండి నేటి వరకు కొనసాగుతూనే ఉంది. దేశ ఆర్థిక, సామాజిక, రాజకీయ విధానాలపై రాజ్యాంగ స్వయంప్రతిపత్తి రంగాలైన ఆర్.బి.ఐ, సి.బి.ఐ, యు.జి.సి., ఐ.టి.ఇ.డి. మొదలైన దేశంలోని అతి ముఖ్యమైన ప్రతిష్టాత్మక సంస్థలు కూడా రాజకీయరంగును అద్దుకుని తమ విలువైన స్వతంత్రతను, విశ్వజనీనతను నేటికీ కోల్పోతూనే ఉన్నాయి. దేశంలో విపరీతంగా పేరుకుపోయిన నల్ల డబ్బులు వెలికి తీసి పేదలకు పంచుతామని అధికారంలోకి వచ్చిన నాయకులు అందుకు విరుద్ధంగా నోట్ల రద్దు, జి.ఎస్.టి. చర్యలతో ఆర్థిక వ్యవస్థ మూలాలను దెబ్బతీసి కార్పోరేట్ శక్తులకు వివిధ ప్రతిష్టాత్మక ప్రభుత్వ రంగ సంస్థలను నష్టాలు లేకున్నా అమ్మివేస్తూ అదానీ, అంబానీలను ప్రపంచ కుబేరులుగా మార్చిన రాజకీయ వ్యాపార ప్రక్రియ కొనసాగుతోంది. నిజానికి బి.జె.పి. గుజరాత్ గెలుపు రాజనీతితో లేదు. మోడీ, అమిత్‌షా తన పరువు కాపాడుకోవడానికి అనేక అవినీతి కార్యక్రమాలు నిర్వహించి గెలుపును సాధించారు. ముస్లీములకు ఒక్క సీటు కూడా ఇవ్వకపోవడం అనేది అది భారత రాజ్యాంగానికి విరుద్ధమైన విషయం. ముస్లీములు కూడా భారతదేశంలోనే పుట్టి భారత దేశంలోనే పెరిగారు. వారు విదేశీయులు కాదు. ముస్లీమ్‌ల యొక్క సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్ని కులాల వారు వినియోగించుకుంటూనే వున్నారు. ముస్లీమ్‌లకు వ్యతిరేకంగా, దళితులకు వ్యతిరేకంగా కూడా మేము హిందువుల ఓట్లను సమీకరించగలం అనే భావాన్ని బి.జె.పి. విస్తృతం చేయాలని ప్రయత్నం చేస్తుంది. ముస్లీమ్‌లకు, క్రైస్తవులకు, బౌద్ధులకు వ్యతిరేకంగా ఆర్.యస్.యస్. విశ్వహిందూ పరిషత్ పెద్ద ఎత్తున వ్యతిరేక ప్రచారం చేస్తుంది. ఇకపోతే మరో ప్రక్క దేశంలో ఆర్థిక పరిస్థితి అదుపు తప్పుతోంది. దిన దినం ప్రజల కొనుగోలు శక్తి పడిపోతూంటే ధరలు మాత్రం పెరిగిపోతున్నాయి. ఆర్థిక మాంద్యం, ద్రవ్యోల్బణం కలగలసి ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఈ స్థితిలో ప్రజలను ఆదుకోవాల్సిందిపోయి ప్రజలపై భారాలను మోపుతుందీ ప్రభుత్వం. మోదీ ప్రభుత్వం గత ఎనిమిదేళ్లలో పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ మీద ఇంధన పన్నుల రూపంలో రూ. 26,51,919 కోట్లు వసూలు చేసింది. అంటే ప్రతి కుటుంబం నుండి సగటున ఒక లక్ష రూపాయలు ఇంధన పన్నుగా వసూలు చేసింది. 2015 మార్చిలో టోకు ధరల సూచిక 7.89 శాతానికి, మార్చి 2022 నాటికి 14.55 శాతానికి పెరిగింది. అంటే సంవత్సర కాలంలో రెట్టింపు పెరిగింది. ఇక ద్రవ్యోల్బణం 8 ఏళ్ల గరిష్ట స్థాయి 7.79 శాతానికి ఎగబాకింది. గత ఎనిమిదేళ్ళలో జిడిపి వృద్ధిరేటు తిరోగమించడం మోడీ ప్రభుత్వ పని తీరుకు నిదర్శనం. పడిపోయిన గ్రామీణ కూలీల వేతనాలు, భారీగా పెరిగిన నిరుద్యోగం ఆర్థిక వ్యవస్థ తిరోగమనానికి నిదర్శనం. దేశ ఆర్థిక వ్యవస్థపై జిడిపి ప్రభుత్వం చెప్పుకుంటున్నవి. డాంబికాలే తప్పు వాస్తవాలు కాదని తాజాగా విడుదలైన రిజర్వ్ బ్యాంక్ నివేదిక స్పష్టం చేసింది. 2014లో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిడిపిని పరుగులు పెట్టించామని, పారిశ్రామిక అభివృద్ధి పెంచామని, గ్రామీణ ఆదాయాల్ని రెట్టింపు చేశామని, నిరుద్యోగాన్ని – పేదరికాన్ని తగ్గించామంటూ బిజెపి చేస్తున్నది ప్రచార ఆర్భాటమేనని ‘కరెన్సీ అండ్ ఫైనాన్స్ 2021–22’ పేరుతో విడుదల చేసిన నివేదిక రుజువు చేస్తున్నది. ఆర్థిక వ్యవస్థ మంద గమనాన్ని ఆర్‌బిఐ గణాంకాలతో వివరించింది. కోవిడ్‌కు ముందు నుంచే పతనం ప్రారంభమైందని నివేదిక పేర్కొంది. స్థూలంగా చూసినప్పుడు పెద్దనోట్ల రద్దు వస్తుసేవల పన్ను, కోవిడ్ విపత్తువలన ఇప్పటికీ చాలా కంపెనీలు ముఖ్యంగా చిన్న మధ్య తరహా పరిశ్రమలు కష్టాల్లో కొట్టు మిట్టాడుతూనే వున్నాయి. వాటి ఉత్పత్తి కార్యకలాపాలు మామూలు సామర్థ్య స్థాయికి చేరుకోవడానికి ఇంకా చాలా సమయం పట్టేలా వుంది. ఉత్పత్తి సామర్థ్యం పెరగకుండా ఉపాధి అవకాశాలు మెరుగుపడవు. ఉత్పత్తి పెరగాలంటే మార్కెట్‌లో సరుకులకు గిరాకీ పెరగాలీ. మార్కెట్లో వినియోగ వస్తువులకు గిరాకీ పెరగాలంటే ప్రజల చేతిలో కొనుగోలు శక్తి పెరగాలి. ప్రజావ్యతిరేక, కార్పోరేటు అనుకూల ఆర్థిక విధానాల వల్ల అధిక ద్రవ్యోల్బణం ఉపాధి అవకాశాలు, నిజ వేతనాలు పడిపోవడం వంటి ఫలితాలు చూస్తున్నాం. మోడీ ప్రభుత్వ ఆర్థిక విధానాలు దేశ ఆర్థిక వ్యవస్థను తీవ్ర సంక్షోభంలోకి నెట్టాయి. ద్రవ్యోల్బణం రేటు నిత్యం పెరుగుతూనే వుంది. టోకు ద్రవ్యోల్బణం 18 శాతానికి చేరింది. నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల, రూపాయి విలువ దిగజారడం వంటి పరిణామాల ఫలితంగా సాధారణంగా ప్రజల, కార్మికుల కొనుగోలు శక్తి సన్నగిల్లి జీవన ప్రమాణాలు దిగజారుతున్నాయి. ఈ తీవ్ర సంక్షోభిత పరిస్థితులు కార్మిక వర్గ జీవన విధానాన్ని మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. జీవన ప్రమాణాలు మరింత దిగజారడానికి దోహదం చేస్తున్నాయి అని సామాజిక ఆర్థిక విశ్లేషకులు అంటున్నారు. నిజానికి రాజ్యాంగం 19వ అధికరణంలో భావ ప్రకటనా స్వేచ్ఛను (ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్) ను ఇచ్చింది. అందులో భావ ప్రకటనా స్వేచ్ఛ, ఆయుధములు లేకుండా శాంతియుతముగా సమావేశము జరుపుకొను స్వేచ్ఛ, అసోసియేషన్లు, లేక యూనియన్లు లేక సహకార సంఘాలను ఏర్పాటు చేసుకొను హక్కు, భారతదేశమంతా స్వేచ్ఛగా సంచరించే హక్కు భారత భూభాగంలో ఏ ప్రాంతంలో అయినా నివసించే హక్కు ఈ స్వేచ్ఛలన్నింటి మీద బిజెపి దాడులు చేస్తుంది. రాజనీతిజ్ఞుడు, రాజ్యాంగ సూత్రాల అంశాలు లేని పార్టీలు ప్రజల నుంచి త్రోసివేయబడతారని తెలుసుకోవాలి. ఇది చారిత్రక సత్యం. ఒకే మతం భారతదేశాన్ని ఎప్పటికీ పాలించలేదు. రాజ్యాంగమే పాలనకు గీటురాయి. ఒక వ్యక్తి భారతదేశంలో ఎప్పుడూ మొత్తం సమాజాన్ని పాలించలేదు. వ్యక్తి వ్యవస్థగా మారాలి, సుపరిపాలకుడుగా మారాలంటే విశాల ధృక్పథం, చారిత్రక అవగాహన, సౌహార్ద భావన కలిగి వుండాలి. ముఖ్యంగా నేను ఏ రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ఈ దేశాన్ని పాలిస్తున్నానో ఏ రాజ్యాంగం నాకు పదవి రావడానికి మూలమో ఆ రాజ్యాంగ అనుసరణ చాలా ముఖ్యమని పాలకులు తెలుసుకోవాలి. ప్రజలైతే ఆవైపే ఆలోచిస్తారు. అనేకసార్లు రాజ్యాంగేతర పాలనలను ప్రజలను మార్చి చూపించారు. చరిత్రను మార్చే శక్తి ప్రజలకే వుంది. ప్రజలు ప్రజాస్వామ్యంలో అందరికంటే శక్తివంతులనే విషయం తెలుసుకోవడం అనేది రాజనీతిజ్ఞత. ఆ దిశగా ఆలోచిద్దాం.

డా॥ కత్తి పద్మారావు
సామాజిక తత్త్వవేత్త,
9849741695

## కోడి కూత



అర్ధరాత్రికి ముందే అబద్ధపు కోళ్లు
ఊళ్లేగడం మొదలెడతాయి
తెల్లారేసరికీ తమ గంతల కట్టలోంచి
గేట్ల పైనుండి ఇళ్లల్లోకి గెంతుతూ
లేచినోళ్లను, లేవబోతున్నవాళ్లనూ
తిరిగి జోకొట్టి బజ్జోబెడతాయి
ఒక్కో బుట్టలోంచి ఎగిరి పడుతూ
ఒక్కో రంగు కోడి తన కూతే
వినమని అదే ఘనమని
పోటీ పడి మరీ బురిడీ కొట్టించి
ఎండమావిలోకి ముంచేస్తాయి
అబద్ధాలను గుడ్డిగా నమ్మడమే
నైజంగా పెట్టుకున్న మనం కోళ్లఫారాల
నమ్మకాన్ని వమ్ము చేయం
అడపాదడపా ఏదో మూల నుండి
సన్నగా నిజం ధైర్యం చేసి
గొంతు చించుకుంటున్నా
ఈ కృత్రిమ మిమిక్రీ కోళ్ల
అందమైన అబద్ధాల రెక్కలకు కింద
కట్టి ఉన్న కోడి కత్తి నిజం పీకను
నిర్దాక్షిణ్యంగా తెగేస్తుంది
అవసరానికి ఈ దొంగకోళ్లన్నీ ఏకమై
చీకటి లోంచి చీకట్లను
చీల్చి మేల్కొల్పాల్సిన మనల్ని
తిరిగి చీకటి లోకి నెట్టేసి
అబద్ధాలను పొదుగుతూ
నిజాలను హత్య చేస్తాయి.

– డా.మాటూరి శ్రీనివాస్,

## ఆత్రేయపురం పూతరేకులకు త్వరలో భౌగోళిక గుర్తింపు: జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా



అమలాపురం ఏప్రిల్03 ప్రజాపాలన ప్రతినిధి :ఆత్రేయ పురం పూతరేకులు భౌగోళిక గుర్తింపు త్వరలో రానున్నదని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సోమవారం తెలిపారు . అంబేద్కర్ కోనసీమ జిల్లా సోమవారం జిల్లా కలెక్టర్ చాంబర్ నందు దామోదర సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయానికి చెందిన మేథో సంపత్తి హక్కుల సభ్యులు మాకిరెడ్డి మనోజ్ మరియు గాదిరాజు ప్రసాద రాజులు భౌగోళిక గుర్తింపు (జిఐ ) జర్నల్ ను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా వారికి అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ రుచిలో అద్భుతం, మైమ రిపించే మాధుర్యం ఆత్రేయపురం పూతరేకులు సొంతం. తెలుగు రాష్ట్రాల్లో ప్రఖ్యాతి చెందిన ఆత్రేయపురం పూత రేకులకు వాణిజ్య పరిశ్రమల శాఖ వారు జారీ చేసే భౌగోళిక గుర్తింపు (జీ.ఐ) కోసం జరుగుతున్న ప్రయత్నాలు ఒక కొలిక్కి వచ్చా యని మరో నాలుగు మాసాలలో గెజిట్ నోటిఫికేషన్ వస్తుందన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయ పురానికి చెందిన సర్ ఆర్థర్ కాటన్ పూతరేకుల సహకార సంఘం వారు విశాఖపట్నం దామోదరం సంజీవ య్య న్యాయ విశ్వవిద్యాలయం వారి సహకారంతో (జీఐ) భౌ గోళిక గుర్తింపు కోసం చేసుకున్న దరఖా స్తుకు సంబంధించి పలు పరిశీలన లు పూర్తయ్యాయన్నారు.వాణిజ్య పరిశ్రమల శాఖ వారు ఫిబ్రవరి 13న విడుదల చేసిన భౌగోళిక గుర్తింపు (జీఐ) జర్నల్లో ఆత్రేయపురం పూతరేకుల గుర్తింపు పై ప్రకటన ఇచ్చారన్నారు. చెన్నై కేంద్రంగా ఉన్న జీఐ రిజిస్ట్రేషన్ కార్యాలయం వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన వస్తువులు, కళలు, ఆహార ఉత్ప త్తుల గుర్తింపు కోసం వచ్చే దరఖాస్తులను పరిశీలించి తరువాత అభ్యంతరాల కోసం ఇలా ప్రకటన జారీ చేస్తుందని ఎవరి నుంచీ అభ్యంతరాలు రాకుంటే భౌగోళిక గుర్తింపు ( జీఐ)ను నమోదు చేసి. అనంతరం జర్నల్ ప్రచురిస్తుందన్నా రు . ప్రస్తుతం పూతరేకుల గుర్తింపు అంశం ప్రకటన వరకు వచ్చిందన్నా రు త్వరలో గుర్తింపు సాధించగల మని సహకార సంఘం ఆశాభావం వ్యక్తంచేస్తోందన్నారు.

## కాలిపోయిన మిర్చిని పరిశీలించిన తాతయ్య



వత్సవాయి ఏప్రిల్ 4 ప్రజాపాలన ప్రతినిధి: వత్సవా యి మండలం కంభంపాడు గ్రామంలో ఉయ్యూరు. రామారావు అనే వ్యక్తికి సంబంధించి మిర్చి పంటను గుర్తు తెలియని వ్యక్తులు దగ్నం చేసిన విషయం వి ధితమే, ఈ విషయం తెలుసుకున్న జగ్గయ్యపేట మా జీ శాసనసభ్యులు శ్రీరామ్. రాజగోపాల్ తాతయ్య మిర్చి పంటను తగలబెట్టిన ప్రాంతానికి వెళ్లి కాలిపో యిన మిర్చిని పరిశీలించారు. రాజకీయాలను అడ్డం పెట్టుకొని నోటి కాడికి వచ్చిన పంటను కాల్చడం చా లా బాధాకరమని, ఎవరైతే ఇటువంటి చర్యలకు పా ల్పడుతున్నారో తప్పకుండా వారికి భగవంతుడు శిక్ష వేయక మానడన్నారు. పోలీస్ శాఖ, అధికారులు ని పక్షపాతంగా విచారణ జరిపి నిందితులపై కఠిన చర్య లు తీసుకోవాలని కోరారు. పంట కాలిపోయిన పరిస్థి తుల్ని బాధితులను అడిగి తెలుసుకున్నారు.

## మరాఠీల భూ సమస్యలను పరిష్కరించాలి



ఏర్పేడు ప్రజా పాలన ప్రతినిధి:చింతలపాలెం గ్రామపంచాయతీ లోని మరాఠిపురం గ్రామంలో నివసిస్తున్నటువంటి మరాఠీల యొక్క భూ సమస్యను ఆలిండియా వాగ్రివెల్ ట్రైబల్ సొసైటీ ప్రెసిడెంట్ ఆఫ్ డబ్బా పరుశునాథ్ సెక్రటరీ ఆఫ్ శైలు షికారుల యొక్క భూ సమస్యను గత కొన్ని సంవత్సరాలుగా పరిష్కారము కానందున వారు సోమవారం ఉ దయం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్టి కమిటీ చైర్మన్ డాక్టర్ కుంభ రవి బాబును కలవడం జరిగింది. .వారు భూ సమస్యపై సానుకూలంగాస్పందించి షికారుల యొక్క భూ సమస్యను పెద్దలతో చర్చించి భూ సమస్యను పరిష్కారమయ్యే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## జగనన్నతోనే ఉంటా లేదంటే వ్యవసాయం చేసుకుంటా!

### మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే స్పష్టీకరణ



మంగళగిరి, ప్రజా పాలన ప్రతినిధి, ఏప్రిల్ 4: రాజకీయాల్లో ఉన్నంతకాలం తాను జగనన్నతోనే ఉంటానని, రాజకీయాలు వద్దనుకుంటే వ్యవసాయం చేసుకుంటానని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి స్పష్టంచేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కీలక సమీక్ష సమావేశానికి తాను గైర్హాజరు కావడంపై ఎల్లో మీడియా అసత్య ప్రచారం చేయడం తగదని ఆర్కే పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పంటికి సంబంధించి శస్త్ర చికిత్సతో పాటు తన పెద్దకుమారుడి వివాహమై 16 రోజుల పండుగ నిమిత్తం హైదరాబాద్ వెళ్లాల్సి వచ్చిందని ఆర్కే వివరణ ఇచ్చారు. అందువల్లే తాను హాజరు కాలేదని, అయితే తన గైర్హాజరీపై ఎల్లో మీడియా చిలవలు పలవలు చేయడం సరికాదన్నారు. తాను తొలినుంచి జగన్ మోహన్ రెడ్డి వెంటే ఉన్నానని ఈ సందర్భంగా ఆర్కే గుర్తుచేశారు. పదవులు శాశ్వతం కాదని, పేదవర్గాలకు అండగా వుండాలన్నదే తన లక్ష్యమన్నారు. మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా తాను పనిచేస్తున్నానని, ఈ విషయాన్ని నియోజకవర్గ ప్రజలు కూడా గమనిస్తున్నారని ఎమ్మెల్యే ఆర్కే తెలిపారు. బాస్ ఈజ్ ఆల్ వేస్ రైట్ అని, భవిష్యత్తులో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఏ నిర్ణయం తీసుకున్నా తాను కట్టుబడి ఉంటానని ఎమ్మెల్యే ఆర్కే స్పష్టం చేశారు.

## స్వచ్ఛంద సేవా సంస్థలకు చుక్కాని లాంటివారు ఈవియస్ నాయుడు: అనుముల జయప్రకాష్



నెల్లూరు ప్రజా పాలన ప్రతినిధి : పిఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం, పొదలకూరు రోడ్డులోని వియాని హోమ్ నందు ఈవిఎస్ నాయుడు ప్రథమ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగినది. అక్కడ ఆశ్రయం పొందుతున్న విద్యార్థులకు, పిల్లలకు పండ్లు, బ్రెడ్స్, బిస్కెట్స్, చాకలెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమనకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పీఎంపీ గౌరవ అధ్యక్షులు అనుముల జయప్రకాష్ మాట్లాడుతూ ఈవీఎస్ నాయుడు సేవలు కీర్తించదగినవని అన్నారు. ప్రజా సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహా మనీషి ఈవీఎస్ నాయుడు అని అన్నారు. జిల్లాలో ఆయన పేరు తెలియని వారు అంటూ లేదంటే అతిశయోక్తి కాదు, ఆయన స్వచ్ఛంద సేవా సంస్థలకు వెన్నుదన్నుగా నిలిచారని, ఎవరికి ఏ సహాయం కావాలన్నా ముందుండేవారని, ఒక రకంగా చెప్పాలంటే స్వచ్ఛంద సేవా సంస్థలకు చుక్కనిలా ఆయన వ్యవహరించాలని అన్నారు. జిల్లాలో వివిధ స్వచ్ఛంద సంస్థలను కలుపుకొని ప్రభుత్వ అధికారులతో సఖ్యతగా ఉంటూ, ప్రభుత్వ సంక్షేమ, ఆరోగ్య పథకాలు ప్రజల చెంతకు చేరువయ్యే విధంగా చేయడంలో ఆయన ప్రాతినిధ్యం మరువలేనిదని అన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమములో రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, నవ్యాంధ్ర రచయితల సంఘం కార్యదర్శి రాఘవేంద్ర, విశ్రాంత ఎయస్ఐ మహబూబ్ భాష, పీఎంపీ నాయకులు శాఖవరపు వేణుగోపాల్, షేక్ సత్తార్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, యస్.రాము, ఎ.విలియం, వియాని హోమ్ నిర్వాహకులు రమా సిస్టర్, పాల్గొన్నారు.

## జలకళ పథకం ద్వారా బోరు ఏర్పాటు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు ఏప్రిల్ 4 ప్రజా పాలన ప్రతినిధి: మండలపరిధిలోని ముప్పాళ్ళ గ్రామంలో వైయస్సార్ జల కళ పథకంలో భాగంగా రైతు నెలవెల్లి నాని పొలంలో ఏర్పాటు చేయనున్న బోర్ వెల్ పనులను శాసనస భ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు మం గళవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సంక్షేమానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మరో ముందడుగు వేశా రని చెప్పారు, మెట్ట భూములకు సైతం సాగునీటిని అందించేందుకే బీడు భూములకు సైతం సాగునీటిని అందించి సస్యశ్యామలం చేయాలనే తలుపుతోనే ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వైయస్సా ర్ రైతు భరోసా పథకంలో భాగంగా వైయస్సార్ జల కళ పథకాన్ని రూపొందించారన్నారు, ఈ పథకం వల్ల ప్రభుత్వమే ఉచితంగా బోర్లు వస్తుందని తెలిపారు, రెండున్నర ఎకరాల నుంచి 5 ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు పథకం వర్తిస్తుందన్నారు, పథకానికి సరిపడా వ్యవసాయ భూమి లేకుంటే చుట్టుపక్కల రైతులతో కలిసి దరఖాస్తు చేసుకునే ఉచిత బోరు వే సుకొనే సదుపాయం కూడా కల్పించడం జరిగిందన్నా రు, గ్రామ వాలంటీర్ల ద్వారా పాసుపుస్తకం –ఆధార్ కార్డుతో సచివాలయంలో పథకానికి దరఖాస్తు చేసు కోవాలని చెప్పారు, ముఖ్యమంత్రి వైయస్ జగన్ మో హన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైయస్సార్ జలక ళ పథకాన్ని అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకో వాలని సూచించారుఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నల్లాని రమాదేవి సాయి, సొసైటీ అధ్యక్షులు నల్లాని అయ్యన్న, బండారుపల్లి కపిల్, పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అంశంపై చర్చ నిర్వహించిన కలెక్టర్




అమలాపురం ఏప్రిల్04 ప్రజాపాలన ప్రతినిధి :ఆంధ్ర ప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ మరియు ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ పథకం ద్వారా ఆహార సంబంధిత పరిశ్రమలకు విరివిగా రుణాల అందించి యూనిట్లు నెలకొల్పుతూ లక్షిత వర్గాల జీవనోపాదులు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మంగళవారం జిల్లాస్థాయి ఉద్యాన కమిటీ సమావేశం ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అంశంపై నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆహార సంబంధమైన పరిశ్రమలకు 35% సబ్సిడీ అందు తుందని ఇందులో భాగంగా ఫిసాంద్ర పథకం ద్వారా షెడ్యూల్ కులాల మహిళల కేటగిరీకి 60 శాతం సబ్సిడీ 30% అందించడం జరుగుతుందన్నారు. వెరసీ 90% సబ్సిడీ లభిస్తుందన్నారు మిగిలినవ కేటగిరీల వారికి 70% సబ్సిడీ లభిస్తుందన్నారు. జిల్లాకు ఫిసాంద్ర కింద 216 ప్రధానమంత్రి ఫార్మలై జేషన్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ కింద 51 యూనిట్లు మంజూరయ్యాయని వీటి మంజూ రు కు లక్షత వర్గాల వారి నుండి దరఖాస్తులు స్వీకరించి సద్వి నియోగపరుచుకునేటట్లు చర్యలు చేపట్టాలని ఆదేశించారు దీనిపై విస్తృత అవగాహన లక్ష్యత వర్గాల్లో పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి మల్లికార్జునరావు జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు డిఆర్డిఏ పిడి శివశంకర్ ప్రసాద్ ఎల్ డి ఎం లక్ష్మీనారాయణ మెప్మా పీడీ ప్రియాంవద తదితరులు పాల్గొన్నారు.

## 22వ సారి రక్తదానం మరోసారి మానవత్వాన్ని చాటుకున్న జెట్టి సైదులు యాదవ్




జగ్గయ్యపేట ఏప్రిల్ 4 ప్రజాపాలన ప్రతినిధి: జగ్గయ్యపేట ప్రాంతంలో జగ్గయ్యపేట బ్లడ్ డోనార్స్ ఆధ్వర్యం లో నిర్విరామంగా 584 రోజులు గా కొనసాగుతున్న రక్తదాన మహా యజ్ఞంపోచంపల్లి మహిళకి ఎబి పాజి టివ్ రక్తం అవసరం కాగా,ఈ విషయాన్ని జగ్గయ్యపేట బ్లడ్ డోనార్స్ గ్రూప్ లో తెలియజేశారు. పట్ట ణం లోని అమెరికన్ హాస్పిటల్ కి వెళ్లి రక్తదానం చేసారు. జనసేన త్రిశాంత్ కూడా రక్తదానం చేయటానికి ముం దుకొచ్చాడు. రక్తదానం చేసిన సైదులు ని రక్తం పొంది న వ్యక్తి, ఆమె కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలి పారు.రక్తదాతల కోసం సాయి,వ్బెల్లంకొండ గోపి,బి మోలావత్ సతీష్,వ్బత్తుల శ్రీనువ్,తోట మురళీ

## వీధి వ్యాపారులకు గొడుగుల పంపిణీ



మంగళగిరి, ప్రజాపాలన ప్రతినిధి, ఏప్రిల్ 4:ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంగళగిరి వారి ఆధ్వర్యంలో పది మంది వీధి వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక నిడమర్రు రోడ్ లోని అరవింద స్కూల్ గ్రౌండ్ లో ఏర్పాటైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అంతర్జాతీయ ప్రతినిధి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గుంటూరు ప్రెసిడెంట్ రవి వడ్లమాని గొడుగుల పంపిణీని ప్రారంభించారు. వేసవిలో వీధివ్యాపారులకు వడదెబ్బ తగలకుండా చిరువ్యాపారాలు నిర్వహించేందుకుగాను గొడుగులు పంపిణీచేసినట్లు రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి గుంటూరు వైస్ ప్రెసిడెంట్ రామచంద్రరాజు, పీడీజీ అన్నే రత్న ప్రభాకర్, మంగళగిరి సబ్ బ్రాంచ్ చైర్మన్ ఇసునూరి అనిల్ చక్రవర్తి, సెక్రెటరీ, ట్రెజరర్ షేక్ సలార్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు గాజుల శ్రీనివాసరావు, కొలికపూడి రూఫస్, షేక్ సంధాని, సభ్యులు అందే మురళి,అందే రేవంత్, రావూరి రమేష్, వడ్లమూడి శ్రీనివాసరావు, నూతలపాటి వేంకటేశ్వరరావు , కౌతరపు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధిచెక్‌లను అందజేసిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



పెనుగంచిప్రోలు ఏప్రిల్ 4 ప్రజా పాలన ప్రతినిధితంబ రేణి ఫంక్షన్ హాల్ నందు వైయస్సార్ ఆసరా కార్యక్ర మంలో భాగంగా ముఖ్యమంత్రి సహాయనిధిద్వారా పెనుగంచిప్రోలు కు చెందిన నల్లబోతుల పిచ్చయ్యకి 1 లక్ష 20 వేల రూపాయలు, కొనకంచి గ్రామానికి చెం దిన కొట్ట వెంకటేశ్వర సైదులు గారికి 60 వేల రూపా యలు, శివపురం గ్రామానికి చెందిన దారావతు సీత గారికి 60 వేల రూపాయలు,సుబ్బాయిగూడెం గ్రామా నికి చెందిన యడ్లపల్లి విశ్వనాథంకి 60 వేల రూపా యలు,శీలం నాగమల్లేశ్వరికి 1లక్ష 20 వేల రూ పా యలు మంజూరైన చెక్కులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్ర భుత్వవిప్,జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ స భ్యులు సామినేని ఉదయభాను లబ్ధిదారులకు అం దజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతిని ధులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలలో భాగంగా మెగా హెల్త్ క్యాంపును ఏర్పాటు చేసిన కేశినేని చిన్ని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ ఏప్రిల్ 4 ప్రజాపాలన ప్రతినిధి ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలలో భాగంగా పాత బైపాస్ రోడ్ లోని గ్యాస్ కంపెనీ దగ్గర ఏర్పాటుచేసిన మెగా మెడికల్ హెల్త్ క్యాంపును పట్టణ తెదేపా కౌన్సిలర్లు, తెదేపా నేతలు మరియు తెలుగుదేశం పార్టీ నాయకు లు శ్రీ కేశినేని శివనాద్ (చిన్ని మాజీ శాసనసభ్యు రా లు తంగిరాల సౌమ్య ప్రారంభించారు. ఈ సంద ర్భం గా ఆమె మాట్లాడుతూఎన్టీఆర్ శత జయంతి ఉత్స వాలలో భాగంగా నందిగామలో మెగా ఉచిత హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేశామన్నారుకేశినేని ఫౌండేషన్ ద్వారా ఈ విధంగా పేద ప్రజలకు సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తె దేపా నాయకులు కార్యకర్తలు ప్రజల వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఆలిండియా చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ ఇ- కంటెంట్ పోటీలో మన రాష్ట్రానికి రెండు ప్రథమ బహుమతులు

**సిబ్బందిని అభినందించిన పాఠశాల విద్యాశాఖ కమీషనర్, సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు ఎస్.సురేష్ కుమార్**



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ఆలిండియా చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ ఇ- కంటెంట్ 2022-23 పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండు ప్రథమ బహుమతులు దక్కాయని ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ డా. బి. ప్రతాప్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. Central Institute of Educational Technology (CIET), NCERT న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో మార్చి27న అవార్డుల ప్రదానం జరిగింది. ఆడియో, వీడియో విభాగాల నుండి ఏడు విద్యా కార్యక్రమాలు స్క్రీనింగుకు ఎంపికవ్వగా, వాటిలో ఆడియో కేటగిరిలో సైట్- ఎస్సీఈఆర్టీ ప్రొడక్షన్ రూపొందించిన 'రంగులకల', వీడియో కేటగిరిలో ఏపీ మోడల్ స్కూల్ (కుప్పిలి, శ్రీకాకుళం) టీజీటీ పి. రామకృష్ణ ఆధ్వర్యంలో ఏడో తరగతి విద్యార్థి ఎన్.పవన్ రూపొందించిన 'డైవర్స్ మోషన్'కు మొదటి బహుమతులు దక్కాయి. ఈ సందర్భంగా సైట్ ,ఎస్సీఈఆర్టీ సిబ్బందిని సమగ్ర శిక్షా రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం పాఠశాల విద్యాశాఖ కమీషనర్, సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు ఎస్.సురేష్ కుమార్ అభినందించారు.

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



అమలాపురం ఏప్రిల్04 ప్రజాపాలన ప్రతినిధి.:కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. జిల్లాల పునర్విభజన లో భాగంగా ఏర్పడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆరంభం నాటికి సమస్యలు ఎక్కు వగా ఉండేవని పరిపాలన వికేంద్రీ కరణ వల్ల జిల్లాల ఏర్పాటు మూలం గా సమస్యలు చాలావరకు పరిష్క రించడం జరిగిందని జిల్లా కలెక్టర్ హి మాన్షు శుక్లా పేర్కొన్నారు. మంగళ వారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు జిల్లా ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా జిల్లా ఆవిర్భావ దినోత్సవ వేడుక లను కేక్ కట్ చేసి కలెక్టరేట్ సిబ్బం దితో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఏర్పడిన కొత్తలో చాలా సమస్యలు ఆటంకాలు ఉండేవని వాటిని దశలవారీగా పరిష్కరించి జిల్లా పరిపాలనపై పట్టు సాధించా మని తెలిపారు. జిల్లాలో ఉన్న వనరులు వాటి ద్వారా సంపద సృష్టించడంపై దృష్టి సారించడం జరుగుతుందన్నారు. కోనసీమ ప్రజలందరికీ జిల్లా ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా యంత్రాంగం కోనసీమ ప్రజలు సంక్షేమ అభివృద్ధిపై మరింత దృష్టిని సారించేందుకు గత ఏడాది సన్నద్ధతతో పరిపాలనా పరంగా పునాది పడిందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు కలెక్టరేట్ పరిపాలనాధి కారి కాశీ విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ వివిధ విభాగాల సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇంటింటికి మీ బొజ్జల




తొట్టంబేడు ప్రజాపాలన ప్రతినిధి: తొట్టంబేడు మండలం చిన్న సింగమాల దేవాలయం నుండినేడు తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంచార్జి ఇన్చార్జి బొజ్జల సుధీర్ రెడ్డి "మీ ఆశీర్వాదం కోసం ఇంటింటికి మీ బొజ్జల "అనే కార్యక్రమాన్ని ప్రారంభించి ,శ్రీకాళహస్తి నియోజకవర్గం యొక్క ప్రజలను పరామర్శించి, నియోజకవర్గంలోని ఇబ్బందులను ,ప్రజల యొక్క కష్టాలను ,ప్రత్యక్షంగా గమనించి ప్రజలకు రాబోయే రోజుల్లో ఏవేవి అవసరమో గమనించి వాటిని అమలు చేసే దిశగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నానని ,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నన్ను ఆశీర్వదించి రాబోయే ఎన్నికల్లో ఘనవిజయంగా గెలిపించగలరని నియోజకవర్గం ప్రజలకు తెలియజేస్తున్నాను అనిఅన్నారు.

## చట్ట ప్రకారం రామోజీపై చర్యలకు అవాంతరాలు ఎందుకు..? మాజీ ఎంపీ ఉండవల్లి అభ్యంతరం



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: మార్గదర్శి చిట్ ఫండ్ సంస్థలో నిబంధనలకు విరుద్ధంగా రామోజీరావు ప్రజల సొమ్మును దారి మళ్లించడం పై జరుగుతున్న సిఐడి విచారణను అవంతరాలు పెట్టడం రామోజీరావుకు తగదని రాజమండ్రి మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అభ్యంతరం వ్యక్తం చేశారు. స్థానిక ధర్మంచర హాల్లో మంగళవారం మీడియా సమావేశంలో ఉండవల్లి మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానమేనని రామోజీరావు ఆధ్వర్యంలో మార్గదర్శి సంస్థల్లో జరిగిన జరిగిన ఆర్థిక అవకతవకలు పై చట్టబద్ధంగా పారదర్శకంగా ప్రజలకు బహిరంగ పరచాల్సిన బాధ్యత రామోజీరావు దేనని ఆయన అన్నారు. దేశంలో ఎంతోమంది ఆర్థిక నేరాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదయి అరెస్టయ్యారని తెలిపారు. మరి వారికి లేని ప్రత్యేకత రామోజీరావు కి ఎందుకని ప్రశ్నించారు. ప్రతి లిమిటెడ్ కంపెనీకి ప్రభుత్వం తరఫున ఆడిటింగ్ వ్యవస్థ ఉంటుందని ఆడిటర్లు అంతిమంగా ప్రభుత్వానికే జవాబుదారి వహించాలని అంతేగాని ఆయా సంస్థలకు ప్రాతినిత్యం వహించాల్సిన అవసరం లేదని అన్నారు. 2006లో రామోజీ గ్రూప్ ఆఫ్ కంపెనీలు ఆస్తులను 17వేల కోట్ల రూపాయలుగా బ్యాలెన్స్ సీట్ ఉందని ఆనాడే స్పష్టం చేసిన రామోజీ నేడు టాప్ 10లో ధనికుల్లో ఏడో వాడిగా 2100 కోట్లు తో వ్యక్తిగతంగా ఆస్తి కలిగి ఉన్నట్లు ఉండవల్లి తెలిపారు. జగన్ ప్రభుత్వం మార్గదర్శిపై జగన్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేస్తుందని వస్తున్న ఆరోపణలు చట్టం ముందు పని చేయవని ఎవరైనా నేరం చేశారా, లేదా నిబంధనలను అతిక్రమణ జరిగాయా లేదా అనేది న్యాయస్థానానికి అవసరం అన్నారు. రామోజీరావుకి శిక్ష పడాలని తన అభిమతం కాదని మార్గదర్శి సంస్థల్లో తప్పులు మీద గుర్తించి జరిమానా విధించాలన్నదే తన వాదన అని అన్నారు. రామోజీరావుని శిక్షించకపోతే మార్గదర్శి లాంటి చిట్ ఫండ్ సంస్థలు ఆదర్శంగా తీసుకొని ఎన్నో చిన్నచితక చిత్వం సంస్థలు ప్రజల సొమ్మును స్వాహా చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అల్లు బాబి పాల్గొన్నారు.

## జగన్ గిరిజనులకు క్షమాపణ చెప్పాలి: ఎం.దారు నాయక్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఏప్రిల్ 4. (ప్రజా పాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి ఎం. దారు నాయక్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దారు నాయక్ మాట్లాడుతూ మొన్న జరిగిన శాసనసభ సమావేశంలో ఇతర కులాలను ఎస్టి జాబితాలో చేరుస్తూ, అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీర్మానం చేయటం దుర్మార్గం అన్నారు. ఈ వైసిపి ప్రభుత్వం గత ఎన్నికల్లో గిరిజనులకు మాయ మాటలు చెప్పి 87% గిరిజనుల ఓట్లు దండుకొని ఏడు శాసన సభ్యులు గెలవడం గెలిచిన తర్వాత అభివృద్ధి చేయటం చేతకాక గిరిజనుల మీద కక్ష సాధింపు చర్యలో భాగంగా బోయ వాల్మీకి అనేక ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేరుస్తున్నట్టు జీవో నెంబర్ 52 ను తీసుకురావటం దుర్మార్గమైన చర్య అని, ఏకసభ్య కమిషన్ వేయటం ద్వారా అసెంబ్లీలో దానికి గిరిజన ఎమ్మెల్యే అభినందరించటం ఇది వైసిపి ప్రభుత్వం గిరిజనుల పై కక్ష సాధిస్తున్నదని అన్నారు. ఈ రోజు గ్రామాలలో అనేక సమస్యలు ఉంటే వాటి దృష్టి పెట్టకుండా, కొత్త జీవోను తీర్మానం పెట్టి ఢిల్లీకి పంపించడం ఇది అన్యాయం కాదా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పద్ధతి మార్చుకొని, అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన ఈ బిల్లును వెంటనే రద్దు చేయాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపడతాం అని హెచ్చరించారు. ఈ ప్రభుత్వాన్ని గద్ద దించేంతవరకు గిరిజనులందరం ఏకతాటిగా పోరాడతామని, ఈ ప్రభుత్వం కులాలు మతాలు మధ్య చిచ్చు పెట్టడం తప్ప, పేద ప్రజలకు చేసిందేమి లేదని అన్నారు. గిరిజనులకు అండగా గిరిజన ఎమ్మెల్యేలు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## నారా లోకేష్ యువ గళం జనవాణి కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ జగ్గంపేట నియోజకవర్గం నాయకులు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి. :కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 4: అనంతపురం జిల్లా అనంతపురం అర్బన్ రాప్తాడు నియోజకవర్గం లో కొనసాగుతున్న జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం జన వాణి పాదయాత్ర నేటికి 60 రోజులుగా అశేష జనవాహిని మధ్య ప్రజా సమస్యలు తెలుసుకుంటూ కొనసాగుతున్న పాదయాత్రకు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ సంఘీభావం తెలియజేసి పాదయాత్రలో పాల్గొన్నారు. వారితోపాటు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ, కాకినాడ జిల్లా పార్టీ కార్యాలయం కార్యదర్శి బుర్రి సత్యనారాయణ, జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు అనుకుల శ్రీకాంత్, కిర్లంపూడి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తూము కుమార్ తదితరులు లోకేష్ యువ గళం పాదయాత్రకు సంఘీభావం తెలియజేసి లోకేష్ తో పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ మా యువనేత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాక్షస పరిపాలనపై సమరభేరి మోగించి నేటికీ 60 రోజులుగా 760 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేసి ప్రజల్లో మమేకమవుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ రేపు రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ ప్రజలకు అండగా ఉంటుందని భరోసా కల్పిస్తూ పాదయాత్ర సాగిస్తున్నారని ఈ పాదయాత్ర చూసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వెన్నులో వణుకు పడుతుందని అన్నారు.

## టాప్ 20లో నరసరావుపేట పురపాలక సంఘం స్పెషల్ డ్రైవ్



పల్నాడు జిల్లా .నరసరావుపేట .ఏప్రిల్ 4 (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట పురవీధుల్లో చెత్త తొలగింపు కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు పట్టణంలోని మోటార్ సైకిల్ పై స్పెషల్ డ్రైవ్ చేపట్టిన నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి . నరసరావుపేటలో పచ్చదనంతో పాటు పరిశుభ్రత కూడా చాలా అవసరం. అన్ని ప్రాంతాలలో మురికి, మురుగు లేకుండా చర్యలు తీసుకుంటాం. నరసరావుపేట మంచి పరిశుభ్రమైన వాతావరణం ఉంటే అందరు ఆరోగ్యంగా ఉంటారు. నరసరావుపేట గత 2021- 2022 సంవత్సరానికి గాను 7 కోట్లు రూపాయలు వసూలు కాగా, 2022-2023 సంవత్సరానికి 16.25 కోట్లు గాను 13.76 కోట్లు రూపాయలు వసూలు 85% సహకరించిన ప్రజలందరికీ పేరుపేరునా అభినందనలు. ఈ రోజు 25, 26వ వార్డ్ లోని పెద్ద చెరువులోని ఓల్డ్ శివ గెస్ట్ హౌస్, ఫైర్ స్టేషన్, పెద్ద చెరువు పలు ప్రాంతాల్లో పర్యటించారు. చెత్త ఎవ్వరూ రోడ్ల పై వేయవద్దు, మీ దగ్గరకు వచ్చిన మున్సిపల్ వాహనాల్లో వేసి మున్సిపల్ సిబ్బందికి సహకరించండి. దయచేసి ప్రజలందరూ అభివృద్ధిని సహకరించుదాం, మన నరసరావుపేట ను క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంట మునిసిపల్ సిబ్బంది వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం చేసిన మేలును సమర్ధవంతంగా వివరించాలి..



సత్తెనపల్లి ప్రజాపాలన : సత్తెనపల్లి: గత మూడేళ్లలో ఈ ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు సమర్థవంతంగా వివరించాలని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని 11,12 వార్డుల పరిధిలో సచివాలయ స్థాయిలో జరిగిన గృహసారధుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు . ఈ సమావేశానికి సచివాలయాల కన్వీనర్ల మండల జెసిఎస్ ఇంచార్జ్ కొణతం స్వాతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అందరు సమిష్టిగా రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ప్రభుత్వ వ్యవస్థలో సచివాలయాలు , వాలంటీర్లు, శాశ్వత వనరుల కల్పన ఎంత ముఖ్యమైనవో అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్లడానికి వాలంటీర్లతో కలిసి గృహసారధులు సచివాలయ కన్వీనర్ల వ్యవస్థ ముఖ్యమన్నారు. క్షేత స్థాయిలో పటిష్టమైన వ్యవస్థ ఉందని మీరందరూ చిత్తుచిత్తుతో పనిచేయాల్సి ఉందన్నారు. మీ పని తీరుతోనే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిచే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు వివరించి వారి సెల్ ఫోనుకు, గోడకు జగనన్న నువ్వే మా నమ్మకం స్టిక్కర్లను అంటించాలన్నారు. గత పరిపాలనకు, ప్రస్తుత పాలనతో పోల్చిన కరపత్రం చదివి, వివరించి వారికి కరపత్రాలు ఇచ్చి రావాలన్నారు. ప్రజా మద్దతు పుస్తకంలో ప్రశ్నలను చదివి వారి సమాధానాలను టిక్ చేసుకోవాలన్నారు. ప్రతి కార్యకర్త క్రియాశీలకంగా పని చేయాలని విజయమే అంతిమ లక్ష్యంగా కృషి చేయాలి అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు , పల్నాడు జిల్లా మహిళా నాయకురాలు డాక్టర్ గీతా హసంతి, కౌన్సిలర్లు లోకా కళ్యాణి, గుజ్జర్లపూడి సతీష్, వార్డు నాయకులు లోకా మాధవ్ తదితరులు ఉన్నారు.

## వరి పొలాల క్షేత్ర సందర్శన



రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి: ఏరువాక కేంద్రం ప్రధాన అధ్యయన కర్త (డాట్ సెంటర్) శాస్త్రవేత్త డా " వరప్రసాద్ గారు మరియు పల్నాడు జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం శివకుమారి గారు సంయుక్తంగా కలిసి గ్రామంలోని వరి పొలాలను సందర్శించి ప్రస్తుతము వరి పైరు గింజ పాలు పోసుకునే దశలో ఉందని, గత 10 రోజుల క్రితం కురిసినటువంటి వడగండ్ల అకాల వర్షాల ప్రభావం తో వరిలో బ్యాక్టీరియల్ ఆకు ఎండు తెగులు సోకడం జరిగినదని, దీనికి యాజమాన్య పద్ధతులే కీలకం అని, బ్యాక్టీరియల్ తెగులు సోకిన పొలాల నుంచి కలువల ద్వారా నీటిని బయటకు వెళ్లగొట్టాలన్నరు. ఈ తెగులు ముఖ్యంగా వాతావరణ మార్పుల ద్వారా వ్యాప్తి చెందుతుంది అని, గాలిలో వాతావరణ మార్పులు ద్వారా వ్యాప్తి చెందుతుంది అని, గాలిలో తేమ శాతం ఎక్కువగా ఉన్నపుడు ఈ తెగులు తొందరగా సంక్రమిస్తుంది అని తెలిపారు. దీని నివారణకు ఎటువంటి శిలీంద్ర నాశినులు లేవు. ఈ తెగులు సోకినప్పుడు నత్రజని ఎరువులు వేయకూడదు. పొటాష్ ఎరువులను వాడినట్లైతే ఈ తగులును వ్యాప్తి చెందకుండా అరికట్టవచ్చు . ఈ తెగులు ప్రారంభ దశలో ఉన్నపుడు 30 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్ మరియు 1 గ్రా. టెట్రా సిక్లిన్ హైడ్రోక్లోరైడ్ 10 లీ. నీటిలో కలిపి వారం వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల వ్యాయసాయ అధికారి వెంకట నరసయ్య గారు, . జెస్సీ , అభ్యుదయ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటి ఎద్దడి సమస్యలు ఉత్పన్నం కాకుండా అన్ని చర్యలు తీసుకోవాలి: మంత్రి పినిపే విశ్వరూప్

అమలాపురం ఏప్రిల్04 ప్రజాపాలన ప్రతినిధి :వేసవిలో త్రాగునీటి




ఎద్దడి సమస్యలు ఉత్పన్నం కాకుండా అన్ని చర్యలు గైకొంటున్నామని రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పినిపే విశ్వరూప్ అన్నారు. మంగళవారం మంత్రివ ర్యులు స్థానిక మండల పరిధిలోని పేరూరుపేట వై జంక్షన్ వద్ద రవాణా ద్వారా త్రాగునీరు సరఫరా చేసే ట్యాంకర్ ను ఆయన ప్రారంభించా రు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యంతో పాటుగా త్రాగునీటి వసతులు కల్పనకు ప్రాధాన్యత నిస్తూ త్రాగునీటి అవసరాలను గుర్తించి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజలు కూడా నీటిని పొదుపుగా వాడు కోవాలని ఆయన సందర్భంగా సూచించారు. ప్రతి మనిషికి రోజువారి తలసరి 55 లీటర్లు నీటినందించాలనే లక్ష్యంతో ఉద్దే శింపబడిన జలజీవన్ మిషన్ ద్వారా మరిన్ని తాగునీటి వసతులు ఒనగూరనున్నాయని ఆయన స్పష్టం చేశారు. వేసవిలో త్రాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ పరంగా చర్యలు కొనసాగుతున్నా యన్నారు. అధికారులు కూడా తాగునీటి ఎద్దటి సమస్యలపై అప్రమత్తమై వెంటనే పరిష్కరిం చేందుకై సమాయత్తం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ ,డాక్టర్ శ్రీకాంత్ సర్పంచ్ డేవిడ్ అరుణ్ కుమార్ స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు, తదితరులు, పాల్గొన్నారు

## ఆరోగ్యశ్రీ పథకం క్రింద వర్కింగ్ జర్నలిస్టులకు నగదు రహిత వైద్య సేవలు: ప్రెస్ అకాడమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు హర్షం

విజయవాడ , ప్రజా పాలన ప్రతినిధి : గత ఆర్థిక సంవత్సరం (2022 – 23)లో డా. వై.ఎస్.ఆర్ ఆరోగ్యశ్రీ పథంకం క్రింద వర్కింగ్ జర్నలిస్టులకు రూ. 2 కోట్ల మేర నగదు రహిత వైద్య సేవలు అందించినం దుకు ఆ సంస్థ సి.ఈ.ఓ. ఎం.ఎన్. హరీంద్ర ప్రసాద్ కు ప్రెస్ అకాడమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. డా. వై.ఎస్.ఆర్ ఆరోగ్యశ్రీ అమలులో క్షేత్ర స్థాయి లో వర్కింగ్ జర్నలిస్టుల ఎదుర్కొంటున్న పలు సమస్యల పై మార్చి 15 వ తేదీన తాము ఇచ్చిన లేఖ కు ఆ సంస్థ సి.ఈ.ఓ. లేఖ ద్వారా స్పందించిన తీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. హెల్ప్ లైన్ '104' లో వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారాన్ని సులభతరం చేసేందుకు ఒక ప్రత్యేక 'లైన్' ఏర్పాటుచేస్తున్నట్లు ఆ లేఖ లో పేర్కొన్నందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉ ద్యోగులతో సమానంగా 2510 ప్రొసీజర్స్ ను నగదు రహిత వైద్య సేవలు విధానం లో వర్కింగ్ జర్నలిస్టులకు వర్తింపచేయడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ పథంకం క్రింద 8699 వర్కింగ్ జర్నలిస్టులు, వారి పై ఆధార పడ్డ 26,707 మంది కి నగదు రహిత వైద్య సేవలు అందుతున్నట్లు సి.ఈ.ఓ. లేఖ ద్వారా స్పష్టమైందని చైర్మన్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.


**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayindia
దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండర్ ప్రకటనల వివరములు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**ఓపెన్ ఇ-టెండర్ ప్రకటన నెం.లు DRM/Works/BZA/08/2023, తేది: 31-03-2023** PUB/0335

భారత రాష్ట్రపతి తరపున మరియు కొరకు దిగువ సంతకందారు దిగువ పని కొరకు ఒక్కొక్క దానికి ఎదురుగా తెలిపిన తేదిన మరియు 11.00 గం.ల వరకు ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం. 1. టెండర్ నెం.: **E-04-North-BZA-2023,** పని వివరాలు: పని పేరు: విజయవాడ డివిజన్- అమృత్ భారత్ స్టేషన్ పథకము క్రింద DEN/North/BZA అధికార పరిధిలోని AKP, YLM, TUNI, CCT, SLO, APT & NDD (7 స్టేషన్లు) వద్ద COP షెల్టర్స్ ఏర్పాటు చేయుట. **కాల పరిమితి:** 9 (తొమ్మిది) నెలలు, **టెండరు విలువ:** రూ. 18,78,24,666/-, **బయానా:** రూ. 10,89,100/- **ముగింపు తేది:** 17.04.2023.

క్ర.సం. 2. టెండర్ నెం.: **E-05-North-BZA-2023,** పని వివరాలు: పని పేరు: SW-I: ABS పథకం క్రింద తుని, యలమంచిలి & అనపర్తి రైల్వే స్టేషన్లలో పురుషులు, స్త్రీలు, దివ్యాంగులు (13.0×14.5=188.50 చ.మీ) మరియు వెయిటింగ్ హాల్ (10×10=100 చ.మీ.) కొరకు విడివిడిగా ప్రీమియం మాడ్యులర్ టాయిలెట్స్ ఏర్పాటు చేయుట. SW-II: ABS పథకం క్రింద నిడదవోలు, సామర్లకోట, కాకినాడ టౌన్ & అంకాపల్లి రైల్వే స్టేషన్లలో పురుషులు, స్త్రీలు, దివ్యాంగులు (13.0×14.5=188.50 చ.మీ) మరియు వెయిటింగ్ హాల్ (20×10=200 చ.మీ.) కొరకు విడివిడిగా ప్రీమియం మాడ్యులర్ టాయిలెట్స్ ఏర్పాటు చేయుట. SW-III: విజయవాడ డివిజన్- అమృత్ భారత్ స్టేషన్ పథకము క్రింద DEN/North/BZA అధికార పరిధిలోని CCT, SLO, APT, AKP, YLM, TUNI & NDD (7 స్టేషన్లు) వద్ద ప్లాట్‌ఫారము ఉపరితలముకు అభివృద్ధి పనులు మరియు YLM(PF-1) వద్ద ప్లాట్‌ఫారం విస్తరణ ఏర్పాటు చేయుట. **కాల పరిమితి:** 9 (తొమ్మిది) నెలలు, **టెండరు విలువ:** రూ. 36,63,12,257/-, **బయానా:** రూ. 19,81,600/- **ముగింపు తేది:** 17.04.2023.

క్ర.సం. 3. టెండర్ నెం.: **E-05-Central-BZA-2023,** పని వివరాలు: పని పేరు: SW-I: ABS పథకం క్రింద బాపట్ల రైల్వే స్టేషన్‌లో పురుషులు, స్త్రీలు, దివ్యాంగులు (13.0×14.5=188.50 చ.మీ) మరియు వెయిటింగ్ హాల్ (10×10=100 చ.మీ.) కొరకు విడివిడిగా ప్రీమియం మాడ్యులర్ టాయిలెట్స్ ఏర్పాటు చేయుట. SW-II: DEN/Central/BZA అధికార పరిధిలో ABS పథకం క్రింద చీరాల, తెనాలి మరియు ఏలూరు రైల్వే స్టేషన్లలో పురుషులు, స్త్రీలు, దివ్యాంగులు (13.0×14.5=188.50 చ.మీ) మరియు వెయిటింగ్ హాల్ (20×10=200 చ.మీ.) కొరకు విడివిడిగా ప్రీమియం మాడ్యులర్ టాయిలెట్స్ ఏర్పాటు చేయుట. SW-III: విజయవాడ డివిజన్- DEN/Central/BZA అధికార పరిధిలోని అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింద ఏలూరు, చీరాల, బాపట్ల మరియు తెనాలి వద్ద ప్లాట్‌ఫారము ఉపరితలముకు అభివృద్ధి పనులు. **కాల పరిమితి:** 9 (తొమ్మిది) నెలలు, **టెండరు విలువ:** రూ. 21,42,60,978/-, **బయానా:** రూ. 12,21,300/-, **ముగింపు తేది:** 17.04.2023.

క్ర.సం. 4. టెండర్ నెం.: **E-06-Central-BZA-2023,** పని వివరాలు: పని పేరు: విజయవాడ డివిజన్- DEN/Central/BZA అధికార పరిధిలోని ABS పథకం క్రింద ఏలూరు, చీరాల, బాపట్ల మరియు తెనాలి (4 స్టేషన్లు) వద్ద COP షెల్టర్లు ఏర్పాటు చేయుట. **కాల పరిమితి:** 9 (తొమ్మిది) నెలలు, **టెండరు విలువ:** రూ. 10,31,10,603/- **బయానా:** రూ. 6,65,600/-, **ముగింపు తేది:** 17.04.2023.

క్ర.సం. 5. టెండర్ నెం.: **E-08-South-BZA-2023,** పని వివరాలు: పని పేరు: SW-I: ABS పథకం క్రింద సింగరాయకొండ రైల్వే స్టేషన్‌లో పురుషులు, స్త్రీలు, దివ్యాంగులు (13.0×14.5=188.50 చ.మీ) మరియు వెయిటింగ్ హాల్ (10×10=100 చ.మీ.) కొరకు విడివిడిగా ప్రీమియం మాడ్యులర్ టాయిలెట్స్ ఏర్పాటు చేయుట. SW-II: Sr.DEN/South/BZA అధికార పరిధిలో ABS పథకం క్రింద ఒంగోలు రైల్వే స్టేషన్‌లో పురుషులు, స్త్రీలు, దివ్యాంగులు (13.0×14.5=188.50 చ.మీ) మరియు వెయిటింగ్ హాల్ (20×10=200 చ.మీ.) కొరకు విడివిడిగా ప్రీమియం మాడ్యులర్ టాయిలెట్స్ ఏర్పాటు చేయుట. **కాల పరిమితి:** 9 (తొమ్మిది) నెలలు, **టెండరు విలువ:** రూ. 3,16,20,561/-, **బయానా :** రూ. 3,08,100/-, **ముగింపు తేది:** 17.04.2023.

క్ర.సం. 6. టెండర్ నెం.: **E-09-South-BZA-2023,** పని వివరాలు: పని పేరు: విజయవాడ డివిజన్- Sr.DEN/South/BZA అధికార పరిధిలోని అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింద SKM & OGL (2 స్టేషన్లు) వద్ద COP షెల్టర్లు ఏర్పాటు చేయుట. **కాల పరిమితి:** 9 (తొమ్మిది) నెలలు, **టెండరు విలువ:** రూ. 6,40,46,353/- **బయానా:** రూ. 4,70,200/-, **ముగింపు తేది:** 17.04.2023.

క్ర.సం. 7. టెండర్ నెం.: **E-10-South-BZA-2023,** పని వివరాలు: పని పేరు: విజయవాడ డివిజన్- Sr.DEN/South/BZA అధికార పరిధిలోని అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింద SKM & OGL (2 స్టేషన్లు) వద్ద ప్లాట్‌ఫారం ఉపరితలముకు అభివృద్ధి పనులు ఏర్పాటు చేయుట. **కాల పరిమితి:** 9 (తొమ్మిది) నెలలు, **టెండరు విలువ:** రూ. 8,32,03,829/-, **బయానా:** రూ. 5,66,000/-, **ముగింపు తేది:** 17.04.2023.

క్ర.సం. 8. టెండర్ నెం.: **E-16-East-BZA-2023,** పని వివరాలు: పని పేరు: SW-I: ABS పథకం క్రింద రాయనపాడు రైల్వే స్టేషన్‌లో పురుషులు, స్త్రీలు, దివ్యాంగులు (13.0×14.5=188.50 చ.మీ) మరియు వెయిటింగ్ హాల్ (10×10=100 చ.మీ.) కొరకు విడివిడిగా ప్రీమియం మాడ్యులర్ టాయిలెట్స్ ఏర్పాటు చేయుట. SW-II: ABS పథకం క్రింద భీమవరం రైల్వే స్టేషన్‌లో పురుషులు, స్త్రీలు, దివ్యాంగులు (13.0×14.5=188.50 చ.మీ) మరియు వెయిటింగ్ హాల్ (20×10=200 చ.మీ.) కొరకు విడివిడిగా ప్రీమియం మాడ్యులర్ టాయిలెట్స్ ఏర్పాటు చేయుట. SW-III: విజయవాడ డివిజన్- DEN/East/BZA అధికార పరిధిలోని అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింద RYP & BVRT వద్ద ప్లాట్‌ఫారము ఉపరితలముకు అభివృద్ధి పనులు మరియు RYP (PF-1) వద్ద ప్లాట్‌ఫారం విస్తరణ ఏర్పాటు చేయుట మరియు వెడల్పు చేయుట. **కాల పరిమితి:** 9 (తొమ్మిది) నెలలు, **టెండరు విలువ:** రూ. 1485,18,351/- **బయానా:** రూ. 8,92,600/-, **ముగింపు తేది:** 17.04.2023.

క్ర.సం. 9. టెండర్ నెం.: **E-17-East-BZA-2023,** పని వివరాలు: పని పేరు: విజయవాడ డివిజన్- DEN/East/BZA అధికార పరిధిలోని ABS పథకం క్రింద BVRY & RYP (2 స్టేషన్లు) వద్ద COP షెల్టర్లు ఏర్పాటు చేయుట. **కాల పరిమితి:** 9 (తొమ్మిది) నెలలు, **టెండరు విలువ:** రూ. 5,04,19,771/-, **బయానా:** రూ. 4,02,100/-, **ముగింపు తేది:** 17.04.2023.

క్ర.సం. 10. టెండర్ నెం.: **E-15-East-BZA-2023,** పని వివరాలు: పని పేరు: విజయవాడ డివిజన్- భీమవరం-నిడదవోలు సెక్షన్- మండవల్లి మరియు అత్తిలి స్టేషన్ల వద్ద PQRS డిపో ఇన్‌వాల్వింగ్ ఎర్త్ పని అభివృద్ధి చేయుట. **కాల పరిమితి:** 4 (నాలుగు) నెలలు, **టెండరు విలువ:** రూ. 2,22,21,418/-, **బయానా:** రూ. 2,61,100/-, **ముగింపు తేది:** 12.04.2023, **ముగింపు సమయం:** 15.00 గం.ల వరకు.

క్ర.సం. 11. టెండర్ నెం.: **E-07-Bridges-BZA-2023,** పని వివరాలు: పని పేరు: DEN/Bridges/BZA అధికార పరిధి క్రింద వంతెన నెం. 608 అప్/డౌన్, 606 అప్/డౌన్, 3 ఈస్ట్, 3 వెస్ట్, 3 వెస్ట్ న్యూ & 608 అప్/డౌన్ పై సైడ్ వాల్క్‌వే యొక్క ప్రతిపాదిత పటిష్టపరుచుట. **కాల పరిమితి:** 14 (పద్నాలుగు) నెలలు, **టెండరు విలువ:** రూ. 7,11,26,975/-, **బయానా:** రూ. 5,05,600/-, **ముగింపు తేది:** 21.04.2023, **ముగింపు సమయం:** 15.00 గం.ల వరకు.

క్ర.సం. 12. టెండర్ నెం.: **E-08-Bridges-BZA-2023,** పని వివరాలు: పని పేరు: విజయవాడ డివిజన్: RVNL నుండి నిధులతో బెడ్ ప్లేట్స్ తగువిధముగా రీఫ్లేసింగ్‌తో NLR & NLS స్టేషన్ల మధ్య వంతెన 355ఎ లో సూపర్ ఎలివేషన్ ఏర్పాటు చేయుట మరియు కర్వ్ నెం. 24ను తిరిగి అమర్చుట. **కాల పరిమితి:** 3 (మూడు) నెలలు, **టెండరు విలువ:** రూ. 21,03,211/-, **బయానా:** రూ. 42,100/-, **ముగింపు తేది:** 24.04.2023, **ముగింపు సమయం:** 15.00 గం.ల వరకు.

1) కాబోరు టెండరుదారులు ఏదేని టెండరు కొరకు ఏవేని మార్పులు/సవరణను గమనించుటకు టెండరు ముగింపు తేదికి ముందు వెబ్‌సైట్ **"www.ireps.gov.in"**ను దర్శించవల్సిందిగా సూచించబడుతున్నారు.

**డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), విజయవాడ**

**ఇ-టెండర్ నెం.లు DY.CEE-GS-BZA-05-2023 తేది: 03-04-2023 కోరుతూ టెండర్ ప్రకటన (ireps.gov.in ద్వారా)** PUB/0336

భారత రాష్ట్రపతి తరపున డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, గతిశక్తి దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారు దిగువ తెలిపిన పనుల కొరకు ఓపెన్ టెండర్/ సింగిల్ ప్యాకెట్ విదానంలో ఇ-టెండర్ కోరుతున్నారు.

క్ర.సం. 1. టెండర్ నెం.: **DY.CEE-GS-BZA-05-2023, తేది: 03.04.2023,** పని వివరాలు: పని పేరు: 1. BZA డివిజన్-1 అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింద GALA, TEL, MTM, NS, TDD & GDV రైల్వే స్టేషన్‌ల వద్ద పురుషులు, స్త్రీలు, దివ్యాంగజన్ మరియు వెయిటింగ్ హాల్స్ కొరకు విడివిడిగా ప్రతిపాదిత మాడ్యులర్ టాయిలెట్స్ కొరకు విద్యుత్ ఏర్పాట్లు చేయుట. 2. (MTM, GDV, NS, TEL, TDD & GALA స్టేషన్లు) వద్ద టాయిలెట్‌లు వెయిటింగ్ హాల్స్ కొరకు విద్యుత్ ఏర్పాట్లు చేయుట. 3. (MTM, GDV, NS, TEL, TDD & GALA స్టేషన్లు) వద్ద లిఫ్ట్‌లు మరియు ఎస్కలేటర్స్ కొరకు విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేయుట. **టెండరు విలువ (రూ.) :** 30800971.56, **బయానా (రూ.):** 304000, **పూర్తి చేయాల్సిన కాలము:** 270 రోజులు, **టెండర్ ఫారం ధర (రూ.):** లేదు. ముగింపు తేది & సమయం: 24.04.2023న 15.00 గం.లకు.

బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరముల కొరకు వెబ్‌సైట్: **https://ireps.gov.in** కు లాగిన్ కావలెను.

**1. బయానా మరియు టెండర్ డాక్యుమెంట్ ధరను IREPS లో ఆన్‌లైన్‌లో లభించే నెట్ బ్యాంకింగ్/పేమెంట్ గేట్‌వే సదుపాయాల ద్వారా మాత్రమే చెల్లించాలి.**

2. టెండర్‌దార్లు తమ ఆఫర్‌లను టెండర్ దాఖలు/బిడ్డింగ్ కాలమ్‌లో ఆన్‌లైన్‌లో దాఖలు చేయాలి. సదరు కాలం టెండర్ ముగింపు తేదీకి పదిహేను రోజులు ముందు ఉంటుంది.

3. టెండర్‌దారులు టెండర్‌దాఖలు/ బిడ్డింగ్ కాలం ప్రారంభమయ్యే తేదీ వరకు ఏవేని సవరణలను (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును) గమనించవలెను.

**డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, గతిశక్తి విజయవాడ**
A0462

**తదుపరిగా టెండరు షరతులు/ వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్: http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించవలసిందిగా కోరడమైనది.**


# చంద్రగిరి కోటపై మరోసారి వైసీపీ జెండా ఎగురవేస్తాం: తిరుపతి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బి.ఓబుళ రెడ్డి



తిరుపతి జిల్లా, ప్రజాపాలన ప్రతినిధి: చంద్రగిరి కోటపై మరోసారి వైసీపీ జెండా ఎగురవేసి, చంద్రగిరి శాసనసభ్యుడిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించడమే తమ లక్ష్యంగా పని చేస్తామని వైయస్సార్ విద్యార్థి విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బి ఓబుళ రెడ్డి పేర్కొన్నారు. చంద్రగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తుమ్మలగుంటలోని మోహిత్ రెడ్డి నివాసంలో మంగళవారం కలిసి ఓబుళ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాలువా, పుష్పగుచ్చం, జ్ఞాపిక అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విద్యార్థి విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బి ఓబుళ రెడ్డి మాట్లాడుతూ.. చంద్రగిరి కోటపై వైసీపీ జెండా మరోసారి ఎగరవేస్తామని అన్నారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని గడిచిన మూడున్నర ఏళ్ల పాలనా కాలంలో రూ. 500 కోట్లకు పైగా నిధులు వెచ్చించి అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిర్వహించారని తెలిపారు. కరోనా సంక్షోభ కాలంలో ప్రతి ఇంటికి మాస్కులు, శానిటైజర్, ఆనందయ్య మందు, కూరగాయలు, పండ్లు, నిత్యావసరాలు అందించి ప్రజలకు అండ దండగా నిలిచారని కొనియాడారు. ప్రతి పండుగకు ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరికి బట్టలు, స్వీట్లు పంచుతూ నియోజకవర్గ ప్రజలను ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన కుటుంబ సభ్యులుగా భావిస్తున్నారని చెప్పారు. దీని ద్వారా చంద్రగిరి నియోజకవర్గాన్ని రాష్ట్ర స్థాయిలో ఎంతో గుర్తింపును తీసుకొచ్చారని తెలిపారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికీ, వైసీపీ పార్టీకీ తలలో నాలుకగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సేవలు రాష్ట్రవ్యాప్తంగా అవసరమని అధిష్టానం గుర్తించిందన్నారు. ఇందువల్ల చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సేవలను వైసిపి అధినాయకత్వం వినియోగించుకునేందుకు నిర్ణయించిందన్నారు. ఈ నేపథ్యంలో చంద్రగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ప్రకటించిందని పేర్కొన్నారు. విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించి తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న మోహిత్ రెడ్డి అనతి కాలంలోనే ఎంతో ప్రజాధరణ పొందారని కొనియాడారు. నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎంతో చొరవ చూపారని తెలిపారు. తిరుపతి రూరల్ ఎంపీపీగానే కాకుండా, చంద్రగిరి నియోజకవర్గ స్థాయిలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ చాలా కాలంగా సేవలు అందించారని చెప్పారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించేందుకు తోడ్పాటు అందించాలని కోరారు. విద్యార్థులు, యువత అండదండలు చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని ఓబుళ రెడ్డి తెలిపారు. తద్వారా ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గెలుపునకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ప్రదీప్, భాషా, నర్సింహులు, దినేష్, సెంథిల్, భార్గవ్, దిలీప్, సుబ్రహ్మణ్యం, నరేష్, ముబారక్, ప్రతాప్, తులసి నాయక్, నిరంజన్, ఓబులేసు, రవికుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏం సాధించారని ఈ సంబరాలు నరేంద్ర వర్మ




బాపట్ల జిల్లా ప్రజా పాలన ఏప్రిల్. 4.: బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొని జిల్లా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంబరాలు చేస్తున్న బాపట్ల ఎమ్మెల్యే తీరును ప్రశ్నించిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ .బాపట్ల జిల్లా ఆవిర్భావం జరిగి సంవత్సరం పూర్తయ్యిందని స్థానిక ఎమ్మెల్యే సంబరాలు నిర్వహిస్తున్నారు.ఈ సంబరాలు ఎందుకు చేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలి. దోమలు నివారించారా మరుగు కాలువలు బాగుపడ్డాయా పారిశుధ్యం మెరుగుపడిరదా వీధి దీపాలు వెలగకపోతే నెలలు తరబడి వెయ్యలేని దుస్థితిలో ఉన్నారు. ప్రజల ముక్కుపిండి పురపాలకశాఖవారు వసూళ్లు చేస్తున్న కోట్ల రూపాయలు ప్రజలకు మెరుగైన వసతులు కల్పించకుండా ఎమ్మెల్యే సొంత ప్రచారాలకు వినియోగించడం దారుణం,సంబరాలకు ఏ నిధులు ఖర్చుచేస్తున్నారో ప్రజలకు తెలియజేయాలి.ఏడాది పూర్తయినా ఇంకా ప్రయివేటు భవనాల్లోనే ప్రభుత్వ కార్యాలయాలు కొనసాగిస్తున్నారు.బాపట్ల జిల్లా అయిన ఏడాది కాలంలో బాపట్ల లో మౌళిక వసతులకు ఎంతమేర నిధులు ఖర్చుపెట్టారు. బాపట్ల ప్రజలు నిలదీసి అడగాలని కోరుచున్నాము.

## కల్తీ మాసం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు: జిల్లా పశువర్ధకశాఖ డి డి కె సత్యనారాయణ హెచ్చరిక



గోకవరం. ప్రజా పాలన ఎప్రిల్ 4 :ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి కల్తీ మాసం విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడంజరుగుతుందని జిల్లా పశు వర్ధకశాఖ డి డి కె సత్యనారాయణ హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రమైన గోకవరంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకర వీరబాబు సమక్షంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్తీ మాసం విక్రయాలు జరుగుతున్నాయని, అంతుచిక్కని రోగాలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలు పత్రికల్లో వచ్చినకథనాలకు జిల్లా పశువర్ధకశాఖ డి డి కె సత్యనారాయణ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ప్రభుత్వ అధికారుల ఆమోదంమేరకే మాంసం విక్రయించాలన్నారు. పంచాయతీ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉ ల్లంఘించి కల్తీ మాసం విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడంజరుగుతుందని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడవద్దని, ప్రభుత్వం అధికారులు వెల్లడించిన నిబంధనల ప్రకారమే మాంసం విక్రయించాలన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకర వీరబాబు మాట్లాడుతూ గోకవరం లో ప్రతిచోట మాంస దుకాణలు ఉండడం వల్ల అపశుభ్రత వాతావరణం నెలకొందని , అంతుచిక్కని వ్యాధులు ప్రభలే అవకాశం ఉందన్నారు. ప్రజల ఆరోగ్య దృశ్యం వారికి కేటాయించిన స్థలంలో వారి వ్యాపార కార్యకలాపాలను కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులను తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ టంకల శ్రీనివాస్, పశువైద్య అధికార్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోలేటి ప్రసాద్, నరాలశెట్టి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాకాళేశ్వరం ఆలయం (మరో ఉజ్జయిని) ప్రధమ వార్షికోత్సవాలు



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: దేశంలోనే మరో ఉజ్జయిని గా పేరుగాంచిన రాజమహేంద్రవరంలోని మహాకాళేశ్వరాలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఈనెల ఆరవ తేదీ నుంచి పదవ తేదీ వరకు ఘనంగా జరుగుతాయని ధర్మకర్తల కమిటీ ఆలయం ధర్మకర్తల కమిటీ చైర్మన్ పట్టపగలు వెంకట్రావు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆలయ నిర్మాణాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించామని అంతే ప్రతిష్టాత్మకంగా వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల ఆరవ తేదీన ఉదయం 7 గంటలకు గణపతి పూజతో ప్రారంభమై రుద్రాక్ష అభిషేకం సాయంత్రం కుంకుమార్చన నీరాజనం మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఏడవ తేదీ శుక్రవారం గోపూజ, పల్లకి సేవ గోదావరిలో ఉత్సవమూర్తుల చక్రస్థానం సహస్ర కుంకుమార్చన ఉంటుందని అన్నారు. 8వ తేదీన గణపతి పూజ పుణ్యవసనం రక్షాబంధనం మహాకాళి అమ్మవారికి లక్ష కుంకుమార్చన సాయంత్రం నాలుగు గంటలకు వాస్తు మండపం అగ్ని ప్రతిష్టాపన కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. 9వ తేదీన ఉదయం 7 గంటలకు మండప పూజలు 108 దంపతులిచే గణపతి సామూహిక గణపతి హెూమం నవగ్రహ హెూమం సాయంత్రం నాలుగు గంటలకు 27 నక్షత్రాల నవగ్రహ హెూమం ఉంటాయని అన్నారు. పదో తేదీ సోమవారం ఉదయం 7 గంటలకి గోపూజ అన్నాభిషేకం మహా పూర్ణ హుతి సాయంత్రం ఐదు గంటలకు శాంతి కళ్యాణం వేద సుస్థి ప్రసాదం విస్తరణ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమాలకు భక్తులు వేలాదిగా హాజరై మహాకాళి సమేత మహాకాళేశ్వరుడు అనుగ్రహం పొందాల్సిందిగా పట్టపగలు కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తోట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

**త్వరలో ఆధునిక మెడికల్ ల్యాబ్ ప్రారంభం..**

ఈ సందర్భంగా పట్టపగలు మాట్లాడుతూ ఆధ్యాత్మిక సేవలతోపాటు సామాజిక సేవలో భాగంగా ఆలయానికి అనుబంధంగా పేద ప్రజలకు ఉపయోగపడేలా ఆధునిక వైద్య పరీక్షల లేబను త్వరలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అన్ని పరీక్షలను ఉచితంగా చేస్తామని తెలిపారు. అంతేకాకుండా అర్చకుల పాఠశాలను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.

## పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటికి ఐఎస్ఓ సర్టిఫికెట్ ను అందించిన సీఎం జగన్




పల్నాడు జిల్లా, నరసరావుపేట. ఏప్రిల్, 4. (ప్రజాపాలన ప్రతినిది )ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ఐఎస్ఓ సర్టిఫికెట్ ను జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి వారికి అందజే శారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో పల్నాడు జిల్లాకు నేడు ప్రతిష్టాత్మక ఐ ఎస్ ఓ 9001:2015 గుర్తింపు పల్నాడు జిల్లా తొలి కలెక్టర్ శివ శంకర్ లోతేటి వారి ఆధ్వర్యంలో జిల్లాకు లభించింది. గత మూడు రోజులుగా ఐ ఎస్ ఓ సంస్థకు సంబంధించి కార్తికేయ అండ్ టీం కలెక్టరేట్లో పర్యటించారు. పలు రికార్డులను పరిశీలించారు భాగంగా సిబ్బంది నిర్వహిస్తున్న రిజిస్టర్లు, జాబ్ చార్ట్, హెూదాలవారీగా ఉద్యోగస్తుల వివరాలు, ఎమర్జెన్సీ కాంటాక్ట్ నెంబరు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, కంప్లైంట్ బాక్స్, అత్యవసర అగ్నిమాపక పరికరాలు, పబ్లిక్ టాయిలెట్స్, స్పందన కార్యక్రమం నిర్వహణ మరియు దానిపై ప్రతిస్పందన, పార్కింగ్ ప్లేస్, సీసీటీవీ మానిటరింగ్, వేస్ట్ మేనేజ్మెంట్, కంప్యూటర్ల నిర్వహణ, రిస్క్ అసెస్మెంట్ అనాలసిస్, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ ఆఫ్ ఆల్ డిపార్ట్మెంట్స్, అదేవిధంగా అన్ని శాఖలు డాక్యుమెంట్లు, ఇంటర్నల్ రివ్యూ మీటింగ్ రివార్డ్ రికార్డులను తదితరములను క్షుణ్ణంగా పరిశీలించారు. పరిశీలన అనంతరం కార్తికేయ బృందం కలెక్టర్ ని కలిసి అభినందించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ఐఎస్ఓ సర్టిఫికెట్ను నేడు జిల్లా కలెక్టర్ శ్రీ శివ శంకర్ లో తేటి వారికి అందజేశారు.

## జై భీమ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ జడ్జి జడ శ్రావణ్ కుమార్‌ని గౌరవప్రదంగా కలిసిన అట్లూరి విజయ్ కుమార్



పల్నాడు జిల్లా. నరసరావుపేట .ఏప్రిల్ 4 (ప్రజా పాలన ప్రతినిధి): దళితుల అభ్యుదయానికి పాటుపడుతున్న జై భీమ్ పార్టీ వ్యవస్థాపకుడు మాజీ న్యాయమూర్తి జడ శ్రావణ్ కుమార్ ని మంగళవారం తమ కార్యాలయంలో వినకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అట్లూరి విజయ్ కుమార్ గౌరవంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా అట్లూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఉన్నతమైన న్యాయస్థానంలో న్యాయమూర్తిగా ఉంటూ తమ పదవికి రాజీనామా చేసి దళితుల అభ్యుదయానికి జై భీమ్ పార్టీని స్థాపించి దళితుల పక్షాన ఒక గొంతికగా మాట్లాడుతూ దళితుల హక్కుల కోసం అహర్నిశలు శ్రమిస్తూ పార్టీలకతీతంగా పనిచేసేటటువంటి ఉ న్నతమైనటువంటి వ్యక్తి జడ శ్రావణ్ కుమార్ అన్నారు.రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ ప్రజలకు అండగా ఉంటూ న్యాయపరమైన సమస్యలను పరిష్కరిస్తూ రాష్ట్రంలో దళితులకు అండగా ఉంటూ ఆంధ్రప్రదేశ్లో మంచి న్యాయమూర్తిగా పేరు తెచ్చుకున్న జడా శ్రావణ్ కుమార్ గారికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా జడ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో గత 20 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న వినుకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అట్లూరి విజయ్ కుమార్ మంచి పదవులను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అంతేగాక రానున్న రోజుల్లో పార్టీలకతీతంగా దళితుల పక్షాన దళితులందరము ఏకమై పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బీసీ నాయకులు మాదాసు పృధ్విరాజ్ సాయి, ఎస్సీ నాయకుడు జంగాల బుజ్జి, రవి పాల్గొన్నారు.

## హిందీలో స్ట్రాంగ్ అవుతున్న "దసరా".?




లేటెస్ట్ గా పాన్ ఇండియా సినిమా దగ్గర రిలీజ్ అయ్యిన లేటెస్ట్ చిత్రం "దసరా". నాచురల్ స్టార్ నాని హీరోగా కీర్తి సురేష్ హీరోయిన్ గా నటించిన ఈ సినిమా పాన్ ఇండియా భాషల్లో అగ్రెసివ్ ప్రమోషన్స్ ని జరుపుకొని రిలీజ్ కి వచ్చింది. అయితే తెలుగు మినహా మిగతా దక్షిణాది భాషల్లో ఏమో కానీ హిందీలో రన్ కోసం అందరిలో ఆసక్తి నెలకొంది. మరి హిందిలో కూడా మంచి ప్రమోషన్స్ చేసినప్పటికీ డీసెంట్ ఓపెనింగ్స్ ని దసరా అందుకుంది.అయితే నెమ్మదిగా దసరా హిందీ మార్కెట్ లో ఊపందుకుంటున్నట్టుగా తెలుస్తుంది. మొన్న రిలీజ్ రోజు కనే నాల్గవ రోజునే బెటర్ వసూళ్లు నమోదు అయ్యినట్టుగా తెలుస్తుంది. దీనితో దసరా సినిమాకి మరింత బెటర్ రన్ అయితే ఉండనున్నట్టుగా అంటున్నారు. అలాగే ఇప్పటిలో పెద్ద సినిమాలు కూడా ఏవి లేకపోవడంతో దసరా కి బోనస్ అయ్యే అవకాశం ఉందని టాక్.

## విక్రమ్ "జాన్ విక్" షూట్ పిక్స్ వైరల్.!



కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ కోసం తెలిసిందే. ప్రస్తుతం విక్రమ్ నటించిన లేటెస్ట్ భారీ పాన్ ఇండియా సినిమా "పొన్నియిన్ సెల్వన్ 2" రిలీజ్ తో తను సిద్ధంగా ఉండగా నెక్స్ట్ దర్శకుడు పా రంజిత్ తో "తంగలాన్" సినిమా షూట్ లో సిద్ధంగా ఉన్నారు. మరి విక్రమ్ ఇప్పుడు ఈ రెండు సినిమాల పనుల్లో బిజీగా ఉండగా ప్రస్తుతానికి అయితే తంగలాన్ మెకోవర్ లోనే ఉన్నాడు.మరి లేటెస్ట్ గా ఇదే లుక్ హాలీవుడ్ సెన్సేషనల్ ఫ్రాంచైజ్ క్యారెక్టర్ "జాన్ విక్" లాక్ అయితే మారిపోయి కొన్ని ఫోటోలు షేర్ చేసాడు. మరి వీటిలో తాను సూపర్ స్టయిలిష్ గా కనిపిస్తూ అలరించడం విశేషం దీనితో ఈ పిక్స్ ఫ్యాన్స్ లో సోషల్ మీడియాలో వైరల్ కాగా మరి ఈ ఫొటోస్ కి విక్రమ్ "జాన్ విక్ రం" అంటూ తన పేరు కలిసేలా ఇంట్రెస్టింగ్ టాగ్ పెట్టాడు. దీనితో ఈ పోస్ట్ వైరల్ గా మారింది. ఇక మరోపక్క అయితే రీసెంట్ గా వచ్చిన "జాన్ విక్ 4" హాలీవుడ్ సినిమా దగ్గర అదరగొడుతుంది.

## ఎన్టీఆర్30 కోసం బాడీ షేప్ కొత్తగా ట్రై చేస్తున్నాడట



'ఆర్ఆర్ఆర్' తో పాన్ వరల్డ్ గుర్తింపు దక్కించుకున్న ఎన్టీఆర్ తదుపరి సినిమా షూటింగ్ ను ఎప్పుడెప్పుడు మొదలు పెడుతాడో అంటూ అభిమానులు మరియు ప్రేక్షకులు ఎంతో ఆసక్తి గా ఎదురు చూశారు. ఎట్టకేలకు ఎన్టీఆర్ 30 సినిమా రెగ్యులర్ షూటింగ్ కార్యక్రమాలు ప్రారంభం అయినట్లుగా సినీ వర్గాల నుంచి సమాచారం అందుతోంది. ప్రస్తుతం యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ జరుపుతున్నారట. కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ కార్యక్రమాలు ప్రారంభం అవ్వడంతో పాటు ఈ సినిమా లో విభిన్నమైన లుక్ లో కనిపించడం కోసం మరియు యాక్షన్ సన్నివేశాల్లో మరింత వేగంగా కదిలేందుకు గాను ఎన్టీఆర్ ప్రత్యేకమైన ఫిజికల్ ట్రైనింగ్ తీసుకుంటున్నట్లుగా తెలుస్తోంది.ఆర్ఆర్ఆర్ సినిమా కోసం ఎన్టీఆర్ కాస్త బరువు పెరిగారు. ఆ బరువు తగ్గిన ఎన్టీఆర్ తన ఫిజిక్ ను అదే విధంగా మెయింటెన్ చేయడం తో పాటు యాక్షన్ సన్నివేశాల విషయంలో గతంతో పోల్చితే కొత్తగా ఉండేలా ప్లాన్ చేసిన ఎన్టీఆర్ ప్రత్యేకమైన శిక్షణ తీసుకుంటున్నట్లుగా సమాచారం అందుతోంది.ఎన్టీఆర్ ప్రస్తుతం పాల్గొంటున్న షెడ్యూల్ లో భారీ యాక్షన్ సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నారు.

తదుపరి షెడ్యూల్ లో జాన్వీ కపూర్ జాయిన్ అయ్యే అవకాశాలు ఉన్నాయి అంటూ సమాచారం అందుతోంది. ఎన్టీఆర్ మరియు కొరటాల శివ కాంబోలో గతంలో వచ్చిన జనతా గ్యారేజ్ కు ఏమాత్రం తగ్గకుండా భారీ విజయాన్ని సొంతం చేసుకునే విధంగా ఈ సినిమా ఉండాలనే ఉద్దేశ్యంతో దర్శకుడు కొరటాల శివ ప్లాన్ చేస్తున్నట్లుగా సమాచారం అందుతోంది.

## సూపర్ స్టార్ చాలా 'తేడా' అని అంటున్న సీనియర్ యాక్టర్



మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ చాలా 'తేడా' .. అతడు తెర ముందు ఒకలా తెర వెనుక ఒకలా ఉంటాడు అంటూ సీనియర్ నటుడు శ్రీనివాసన్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. జనాలు తనను మంచి వాడు అనుకోవాలని కొన్ని విషయాల్లో మీడియా ముందు ఒకలా.. తెర వెనుక మరో విధంగా మాట్లాడటం మోహన్ లాల్ కు మాత్రమే చెల్లింది అంటూ శ్రీనివాసన్ ఆరోపించాడు.ప్రముఖ నటుడు ప్రేమ్ నజీర్ తన డ్రీమ్ ప్రాజెక్ట్ ను శ్రీనివాసన్ తో చేయాలని ఆశ పడ్డాడు. కానీ మోహన్ లాల్ ఆ ప్రాజెక్ట్ ను తిరస్కరించాడు. చాలా సార్లు ప్రయత్నించినా కూడా మోహన్ లాల్ మాత్రం తిరస్కరిస్తూనే వచ్చాడు. అయితే ప్రేమ్ నజీర్ చనిపోయిన తర్వాత మీడియా ముందుకు మోహన్ లాల్ వచ్చి మేము ఇద్దరం సినిమా చేయాలనుకున్నాం.. ఇంతలో ఇలా జరిగిందని నటించాడని శ్రీనివాసన్ ఆరోపించారు.శ్రీనివాసన్ ఇంకా మాట్లాడుతూ... మోహన్ లాల్ తో సినిమాను చేసేందుకు ప్రేమ్ నజీర్ చాలా ప్రయత్నించారు. కడతనందన్ అంబాడీ సినిమా షూటింగ్ సమయంలో ప్రేమ్ నాతో ఆ విషయాన్ని చెప్పాడు. నేను మోహన్ లాల్ తో మాట్లాడుతాను నువ్వు ఒక మంచి కథను రెడీ చేసుకో అంటూ చెప్పాను. కొన్నాళ్లకు ప్రేమ్ కథను సిద్ధం చేశాడు. ఆ కథకు మోహన్ లాల్ నో చెప్పాడు. ఆసక్తి లేదంటూ నిర్మొహమాటంగా చెప్పేశాడు.అదే కథను నడరాజన్ అనే మధ్యవర్తి ద్వారా మోహన్ లాల్ కు చెప్పించాను. ఆ సమయంలో నడరాజన్ ను మోహన్ లాల్ తిట్టేశాడు. సందేశం సినిమా కథను మళ్లీ నాకు చెప్పేందుకు వచ్చావా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ప్రేమ్ నుండి అడ్వాన్స్ తీసుకుని కూడా కథ నచ్చలేదు.. ఆసక్తి లేదు అంటూ మోహన్ లాల్ సినిమా చేయకుండా తప్పించుకున్నాడు అంటూ శ్రీనివాసన్ ఆరోపించారు.ప్రేమ్ చనిపోయిన తర్వాత మాత్రం మీడియా ముందుకు వచ్చి నటించాడని.. మోహన్ లాల్ మొత్తం బండారం నేను చనిపోయే లోపు బయట పెడుతాను అన్నాడు. శ్రీనివాసన్ వ్యాఖ్యలు ప్రస్తుతం కేరళ సినీ వర్గాలతో పాటు మీడియా సర్కిల్స్ లో కూడా చర్చనీయాంశం అయింది. ప్రేమ్ నజీర్ తనయుడు షానవాజ్ మాట్లాడుతూ.. తన తండ్రి గతంలో మోహన్ లాల్ తో ఒక సినిమాను చేయాలని ఆశ పడిన మాట వాస్తవం. కానీ కారణం ఏంటో కానీ ఇద్దరి కాంబోలో సినిమా పట్టాలెక్కలేదు. శ్రీనివాసన్ చేస్తున్న వ్యాఖ్యల్లో నిజం ఉండి ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై మోహన్ లాల్ ఎలా స్పందిస్తాడు అనేది చూడాలి.

## యశ్ మేధో మథనం ఇంకెన్నాళ్లు?



కన్నడ సంచలనం యశ్ నటించిన కేజీఎఫ్ 2 రిలీజ్ అయి ఏడాది సమీపిస్తుంది. ఈనెల 14 తో సరిగ్గా ఏడాది పూర్తవుతుంది. గతేడాది ఏప్రిల్ 14 న వరల్డ్ వైడ్ గా భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన సినిమా వాటిని అందుకోవడంలో నూరు శాతం సక్సెస్ అయింది. 1250 కోట్ల వసూళ్లతో కన్నడ పరిశ్రమని అగ్ర స్థానంలో నిలబెట్టింది. సరిగ్గా ఇదే అంశం యశ్ ని ఎన్నో రకాల ఒత్తిడికి గురి చేస్తుంది.వాట్ నెక్స్ట్ అనే అంశంపై ఏడాది కాలంగా ఆలోచన చేస్తున్నారు. ఏ దర్శకుడితో సినిమా చేయాలి? ఎలాంటి కంటెంట్ తో ప్రేక్షకుల ముందుకు రావాలి? వచ్చిన పాన్ ఇండియా ఇమేజ్ ని ఎలా కొనసాగించాలి? అని రకరకాల సందేహాలతో ఏడాది కాలంగా ఎలాంటి సినిమా కమిట్ అవ్వకుండా వెయిట్ చేస్తున్నారు. ఈ ప్రాసస్ లో యశ్ కి చాలా మంది దర్శకులు కథలు చెప్పడం జరిగింది.సౌత్ నుంచి టాలీవుడ్..కోలీవుడ్ మేకర్స్ పేర్లు జోరుగా వినిపించాయి. అలాగే బాలీవుడ్ అవకాశాలు వచ్చాయి. అక్కడ మేకర్స్ సైతం యశ్ తో సినిమా చేయడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. చివరిగా మాతృభాష దర్శకుడు నార్థన్ తో ఓ సినిమాకి కమిట్ అయినట్లు ఆ మధ్య మీడియాలో బలమైన ప్రచారం సాగింది. దాదాపు ప్రాజెక్ట్ ఒకే అయిందని అక్కడ మీడియాలోనూ పెద్ద ఎత్తున ప్రచారం సాగింది.అయితే ఇంత వరకూ ప్రాజెక్ట్ గురించి అధికారిక ప్రకటన వచ్చింది లేదు. ఈ నేపథ్యంలో తాజాగా దేశం గర్వించ దగ్గ దర్శకుడు శంకర్ పేరు కూడా ఈ లిస్ట్ లో వినిపిస్తుంది. ఆయనతోనూ యశ్ సంప్రదింపులు జరుపుతున్నట్లు కొత్త ప్రచారం తెరపైకి వచ్చింది. మరి ఇది నిజమే అనుకున్నా? శంకర్ తో సినిమా చేయాలంటే ఏడాది అయినా వెయిట్ చేయాల్సిందే. ప్రస్తుతం ఆయన రామ్ చరణ్ గేమ్ ఛేంజర్..కమల్ హాసన్ తో ఇండియన్-2 తెరకెక్కిస్తున్నారు.ఈ రెండు సినిమాలు పూర్తిచేసి రిలీజ్ అయి శంకర్ బిజీ షెడ్యూల్ నుంచి బయట పడటానికే కనీసం ఏడాది అయినా సమయం పడుతుంది. ఈ నేపథ్యంలో శంకర్ తో ముందుకెళ్లాలంటే యశ్ ఏడాది వెయిట్ చేయకతప్పదు. ఆ రకంగా రెండేళ్లు గ్యాప్ వస్తుంది. ఈ గ్యాప్ ఇమేజ్ పైనా ప్రభావం చూపుతుంది. ఓ పాన్ ఇండియా స్టార్ సక్సెస్ రేసులో ఉండి గ్యాప్ తీసుకుంటే? మార్కెట్ పై కొంత వరకూ ప్రభావం చూపుతుందన్నది విశ్లేషకులు మాట. ఈ నేపథ్యంలో ఈ సమీకరణాలన్నింటిని బ్యాలెన్స్ చేస్తూ యశ్ నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. మరి ఈ మేధో మథనానికి యశ్ ఎప్పుడు ఫుల్ స్టాప్ పెడతారో చూడాలి.

## మహేష్ 28లో స్టార్ కమెడియన్ ఇంపార్టెంట్ రోల్ ?




సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా పూజా హెగ్డే, శ్రీలీల హీరోయిన్స్ గా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో లేటెస్ట్ గా తెరకెక్కుతున్న మూవీ ఎస్ఎస్ఎంబి 28. మహేష్ బాబు ఈ మూవీ లో మాస్ రోల్ లో నటిస్తుండగా దీనిని యాక్షన్ తో కూడిన ఫ్యామిలీ కమర్షియల్ ఎంటర్టైనర్ గా దర్శకుడు త్రివిక్రమ్ తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. 2024 సంక్రాంతి కానుకగా జనవరి 13న ఈ మూవీ గ్రాండ్ గా థియేటర్స్ లో రిలీజ్ కానుంది. థమన్ సంగీతం అందిస్తున్న ఈ మూవీని హారికా హాసిని క్రియేషన్స్ సంస్థ పై సూర్యదేవర రాధాకృష్ణ ఎంతో భారీ వ్యయంతో నిర్మిస్తోంది.ప్రస్తుతం వేగంగా షూటింగ్ జరుపుకుంటోన్న ఈ మూవీలో టాలీవుడ్ స్టార్ కమెడియన్ సునీల్ ఒక కీలక పాత్ర చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే సినిమాలో ఆయనది ఫుల్ లెంగ్త్ రోల్ కానప్పటికీ తప్పకుండా ఆడియన్స్ ని ఆయన పాత్ర అలరిస్తుందట. మరోవైపు ఈ మూవీ యొక్క ప్రీ రిలీజ్ బిజినెస్ పరంగా భారీ ఆఫర్లను అందుకుంటున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా మొదటి నుండి అందరిలో భారీ అంచనాలు ఏర్పరిచిన ఎస్ఎస్ఎంబి 28 మూవీ రిలీజ్ తరువాత ఏ రేంజ్ సక్సెస్ అందుకుంటుందో తెలియాలి అంటే మరొక ఎనిమిది నెలల వరకు వెయిట్ చేయాల్సిందే.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com